www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 5 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 46 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## రాష్ట్రంలో ఐదు రోజులపాటు వర్షాలు



## తెలంగాణలోని పథకాలను దేశవ్యాప్తంగా

# అమలు చేస్తాం

**ఏడాదికి 1.3 లక్షలు తెలంగాణలోని పేదింటి మహిళ ఖాతాలో టకాటక్ వేస్తాం**
**ఇందులో కేంద్రం ఇచ్చేది రూ.లక్ష.. రాష్ట్రమిచ్చేది రూ.30వేలు**
**మేం రైతులకు రుణమాఫీ చేస్తాం.. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పిస్తాం**
**నిరుద్యోగుల కోసం 'పెహలీ నౌకరీ పక్కా' పేరుతో ప్రత్యేక పథకం**
**దీనికింద ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఏడాది అప్రెంటిస్‌షిప్**
**దేశవ్యాప్తంగా జనగణన.. ప్రతి సంస్థనూ సర్వేచేస్తాం**
**ఫలితంగా ఎవరి వద్ద ఎంత సంపద ఉందో తేలిపోతుంది**
**తర్వాత క్రాంతికారీ రాజకీయాలతో ముఖచిత్రమే మారుతుంది**
**రిజర్వేషన్లపై పరిమితినీ ఎత్తేస్తాం.. 50శాతానికి మించి ఇస్తాం**
**మోదీ సర్కారు చిమ్మిన విద్వేషాల వీధుల్లో మేం ప్రేమను పంచాం**
**నిర్మల్, అలంపూర్ కాంగ్రెస్ జనజాతర సభల్లో రాహుల్ గాంధీ**

తెలంగాణలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.30వేలు, కేంద్రం నుంచి రూ.లక్ష కలిపి రూ. 1.30 లక్షలు ఖాతాలో




, మహబూబ్‌నగర్, నిర్మల్, మే 5 (అక్షరం న్యూస్):
కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను గుర్తించి ఏడాదికి రూ.లక్ష చొప్పున ఖాతాల్లో వేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం దేశంలోని 22 బడా కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేసిందని, పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదని.. 'ఇండియా' కూటమి మాత్రం దేశవ్యాప్తంగా కోట్లలో ఉన్న నిరుపేదలను లక్షాధికారులుగా మార్చేందుకు ప్రత్యేక పథకాన్ని రూపొందించింద ని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పురుషులతో పాటు మహిళలూ పనులకు వెళతారని, అయితే మహిళలు ఇంటి పనుల కోసం 8 గంటల అదనంగా పని చేస్తారని, ఇందుకు వారికి ఎలాంటి చెల్లింపులూ ఉండవన్నారు. వారి ఈ శ్రమను గుర్తించి నెలకు రూ.8,500 చొప్పున ఖాతాల్లో టకాటక్ పడేలా ప్రత్యేక పథకాన్ని రూపొందించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి నిరుపేద మహిళకు నెలకు రూ.2,500 చొప్పున చెల్లింపు హామీని త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ఆ మేరకు

## కాంగ్రెస్‌కు కు ఓటు ఇవ్వండి

# రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం

నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం
బిజెపి ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారు
50శాతం రిజర్వేషన్లను మరింత పెంచుతాం
అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా ఉంటాం
నిర్మల్ జన జాతర బహిరంగ సభలో రాహుల్ గాంధీ
తెలంగాణకు బిజెపి ఇచ్చింది.. గాడిద గుడ్డే
లక్ష మెజార్టీతో అదిలాబాద్ సీటు కైవసం చేసుకుంటాం
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నిర్మల్ ప్రతినిధి, మే 5 : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటేసి గెలిపిస్తే రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామనీ కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని క్రషర్ గ్రౌండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు హాజరయ్యారు.

కెసిఆర్ మహిళలాగా చీర ధరించి బస్సులో తీర్థయాత్రలు ఉచితంగా

# కాంగ్రెస్ ఐదేళ్లూ ఉండదు

ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచేది బీఆర్‌ఎస్సే
తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదు
రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మిగిలే ఉంది
కాంగ్రెస్ సర్కారుకు తోక.. తొండం తెలవదు
తులం బంగారం తుస్.. రాహుల్‌వి అబద్ధాలే
నీళ్ల తరలింపు కుట్రపై సప్పుడు చేయని రేవంత్
నేను సీఎంగా ఉన్నప్పుడు ఒప్పుకోలేదు
నూకలు తినమన్న మోదీకెందుకు ఓటెయ్యాలి?
ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని చిత్తుచేయాలి
బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలు



హుజూరాబాద్/వీణవంక/జగిత్యాల, మే 5:
"కాంగ్రెస్ పాలనపై నాలుగైదు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ సర్కారు పనైపోయింది. ఐదేళ్లు కొనసాగే పరిస్థితి లేదు. అతి తొందరలోనే కాంగ్రెస్ సర్కారు ట్రాక్ తప్పింది. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల చేతగానితనమే ఇందుకు కారణం. ఎప్పుడు ఎన్నికలొచ్చినా వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే" అని బీఆర్‌ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం ఇంకా అయిపోలేదని, పునర్నిర్మాణ ప్రక్రియ మిగిలే ఉందని స్పష్టం చేశారు. తాను చేస్తున్న బస్సుయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. కాంగ్రెస్, బీజేపీలు కుతంత్రంతో 48 గంటల పాటు ప్రచారాన్ని ఆపించాయని విమర్శించారు. రైతులు నాట్లు వేసేప్పుడే బీఆర్‌ఎస్ సర్కారు రైతుబంధు ఇస్తే.. కాంగ్రెస్ హయాంలో వడ్లు అమ్ముకుంటున్నా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఆదివారం ఆయన కరీంనగర్ జిల్లా వీణవంకలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో, జగిత్యాలలో జరిగిన రోడ్‌షోలలో మాట్లాడారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు రిజర్వేషన్లు!

**ముస్లిం రిజర్వేషన్లు తొలగించి వారికి ఇస్తాం**
**రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఫేక్ వీడియోలు**
**వాటిని షేర్ చేసిన సీఎం రేవంత్**
**పోలీసులు ఆయన వెంట పడరా?**
**తెలంగాణలో బీజేపీకి 10 సీట్లు ఖాయం**
**రాహుల్ గాంధీకి ఏటీఎంలా తెలంగాణ మజ్లిస్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒక్కటే**
**కాగజ్‌నగర్, నిజామాబాద్, సికింద్రాబాద్ సభల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా**



ఆసిఫాబాద్/నిజామాబాద్/ మే 5 (అక్షరం న్యూస్):
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఏటీఎంలా ఉపయోగపడుతోందని కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ఆరోపించారు. ఇక్కడ ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట రూ.కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తున్నారన్నారు. ఆర్ఆర్ అంటే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ట్యాక్స్ అని.. కాంగ్రెస్ పాలన అంటేనే ఇలా ఉంటుందని విమర్శించారు. ఎండలు పెరగ్గానే రాహుల్ బాబా థాయ్‌లాండ్, బ్యాంకాక్ విహారయాత్రలకు వెళ్లిపోతారని చెప్పారు. రాహుల్ బాబా లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే ముస్లింలను పెంచి పోషించడమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అదనంగా వాటిని వర్తింపజేస్తామని ప్రకటించారు. మూడోసారి మోదీ వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అవి తప్పుడు ప్రచారాలని, ఈ పదేళ్లలో రిజర్వేషన్లు ఏమైనా తీసేశారా!? అని ప్రశ్నించారు. ఇండియా కూటమికి అసలు నాయకత్వమే లేదని, కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల మేర అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్ కావాలా? సీఎంగా, పీఎంగా 23 ఏళ్లు పాలించినా.. ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని మోదీ కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని పెంచి పోషించిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో ఉగ్రవాదాన్ని,

# కఠినంగా 'నీట్'!

**ఫిజిక్స్‌లో తికమక పెట్టే ప్రశ్నలు**
**తెలంగాణలో 80 వేల మంది హాజరు**
**దేశంలో లక్షకుపైగా ఎంబీబీఎస్ సీట్లు**
**ఒక్కో సీటుకు 21 మంది పోటీ**
**నెలాఖర్లో 'కీ'.. జూన్ 14న ఫలితాలు**

హైదరాబాద్, మే 5 (అక్షరం న్యూస్):
ఎంబీబీఎస్, ఆయుష్, బీడీఎసలో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది పైచిలుకు విద్యార్థులు హాజరైనట్లు సమాచారం. ఈసారి ప్రశ్నపత్రం చాలా కఠినంగా ఉందని, ముఖ్యంగా ఫిజిక్స్‌లో కఠినమైన ప్రశ్నలు ఇచ్చినట్లు నీట్ నిపుణులు చెబుతున్నారు. మొత్తం 720 మార్కులకు ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని పేర్కొంటున్నారు. ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తామని జాతీయ పరీక్ష సంస్థ



# తెలంగాణలోని పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తాం

పడతాయని వివరించారు.

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో, గద్వాల జిల్లా అలంపూర్‌లో జరిగిన జనజాతర సభల్లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ లోక్‌సభ ఎన్నికలు విభిన్న సిద్ధాంతాలున్న రెండు సమూహాల మధ్య జరుగుతున్న యుద్ధం అని.. ఓవైపు రాజ్యాంగాన్ని రక్షించేందుకు 'ఇండియా' కూటమి, ఇంకోవైపు రాజ్యాంగాన్ని మార్చే ప్రణాళికలో ఉన్న ఎన్డీయే కూటమి నిలబడ్డాయని పేర్కొన్నారు. "దేశంలోని పేదలు, దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాల కోసం అంబేడ్కర్, మహాత్మా గా?ంధీ, నెహ్రూ రూపొందించిన రాజ్యాంగాన్ని బీజేపీ నలిపివేయాలని చూస్తోంది. ఆర్ఎసఎసతో కలిసి రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోంది" అని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అగ్నిపథ్' పథకం రిజర్వేషన్ల రద్దు అమల్లో భాగమేనని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటూ బీజేపీ నేతలు సూటిగానే ప్రజలకు చెబుతున్నారని.. రిజర్వేషన్లు తీసేయాలని బీజేపీలోని పెద్ద పెద్ద నాయకులు, సంఘ్ ముఖ్య నాయకుడు తరచూ మాట్లాడుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. రైతుల రుణాలను ఎన్నడూ మాఫీ చేయని మోదీ ప్రభుత్వం.. అదానీ, అంబానీ కుటుంబాలకు చెందిన రూ.16 లక్షల కోట్ల రుణాన్ని మాఫీ చేసిందని, ఈ మొత్తం.. ఉపాధి హామీ పథకాన్ని 24 ఏళ్ల పాటు అమలు చేయడానికి అయ్యే నిధులతో సమనం అని అన్నారు.

జాతీయ జనగణన తేల్చాక ఇక క్రాంతికారీ రాజకీయాలే

దేశ జనాభాలో వెనుకబడిన వర్గాలు 50%, దళితులు, మైనారిటీలు 15% చొప్పున, ఆదివాసీలు 8%, అగ్రకుల పేదలు ఐదు నుంచి ఆరు శాతం మేరకు ఉన్నారని.. మొత్తంగా 90 శాతానికి పైగా ఉన్న ఈ వర్గాల వారు దేశంలో పేరున్న ఏ సంస్థల్లోనూ కనిపించరని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న 90 మంది బ్యూరోక్రాట్లలో ఓబీసీలు, దళితులు ముగ్గురు చొప్పున, ఆదివాసీల నుంచి ఒకరు మాత్రమే ఉన్నారని.. పైగా వారికి ఇచ్చినవీ చిన్న చిన్న మంత్రిత్వ శాఖల్లోని పోస్టులేనని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే జన గణన, ఆర్థిక సర్వే చేస్తామని.. ప్రతి సంస్థనూ సర్వే చేస్తామని, ఫలితంగా 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదల వద్ద ఉన్న సంప ద ఎంత? కొద్ది మంది ధనవంతుల చేతుల్లో ఉన్న సంపద ఎంత? అన్నది తేలిపోతుందన్నారు. జన గణన, ఆర్థిక సర్వే తర్వాత దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుందని, క్రాంతికారీ రాజకీయాలు నడుస్తాయని చెప్పారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు, అగ్రకుల పేదలు 90 శాతానికి పైగా ఉన్నప్పుడు రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధన అర్థరహితమన్నారు. రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేసి 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుతామని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తామంటూ ప్రధాని మోదీ ఇంతవరకు ఎక్కడా చెప్పలేదని, రిజర్వేషన్ల అమలుకు ఆయన వ్యతిరేకమని విమర్శించారు.

నిరుద్యోగుల కోసం ప్రత్యేక పథకం

తాము అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా ఉన్న డిగ్రీ, డిప్లొమా చేసిన నిరుద్యోగుల కోసం 'పెహలీ నౌకరీ పక్కా' (మొదటి ఉద్యోగం గ్యారెంటీ) పేరుతో సరికొత్త పథకం తీసుకొస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, ప్రభుత్వాస్పత్రులు, విద్యాసంస్థలు, యూనివర్శిటీల్లో నిరుద్యోగులకు అప్రెంటిషషిప్ కింద ఏడాది పాటు 'మొదటి ఉద్యోగం' దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు వారి కి ఏడాది పాటు నెలకు రూ. 8,500 చొప్పున రూ.లక్ష మొత్తం వారి బ్యాంకుఅకౌంట్లలో పడుతుందని చెప్పారు. అప్రెంటిసషిప్ కాలంలో ఆయా చోట్ల మంచిగా పని చేస్తే ఉద్యోగం పర్మినెంట్ కూడా అవుతుందని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే అన్నింటినీ భర్తిచేస్తామని చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకొచ్చాక ఆదివాసీల హక్కులకు రక్షణ కల్పిస్తాయని హామీ ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణలోని ఆదివాసీలు, దళితులకు వారి భూముల పరంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం రోజుకు ఇస్తున్న రూ.250ని రూ.400కు పెంచుతామని ప్రకటించారు.. ఆశా, అంగన్ వాడీల ఆమ్‌దానీని రెట్టింపు చేస్తామని చెప్పారు.

బీజేపీ చిమ్మిన విద్వేషాల వీధిలో ప్రేమ దుకాణాన్ని తెరిచాం

దేశ ప్రజల మధ్య మోదీ ప్రభుత్వం విద్వేషాన్ని పెంచిందని, అన్నదమ్ముల మధ్య కూడా చిచ్చు పెట్టిందని ఇదంతా 'భారత్ జోడో' యాత్రలో తాను ప్రజల ద్వారానే తెలుసుకున్నానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీరు దాకా 4వేల కి.మీ మేర సాగించిన ఆ పాదయాత్రలో భాగంగా తాను ఎంతో మందిని కలిశానని చెప్పారు. బీజేపీ సృష్టించిన విద్వేషాల వీధిలో తాము ప్రేమ దుకాణాన్ని తెరిచామన్నారు. విద్వేషాలతో దేశానికి ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని, ప్రేమతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పారు.

దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాల అమలు

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల్లో పేదలకు ఎంతో మేలు చేసిందని రాహుల్ చెప్పారు. నిరుద్యోగులకు 30వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఆరోగ్య బీమా పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందని, గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, పేదలకు 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తునూ అమ లు చేస్తోందని కొనియాడారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలవుతున్న పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ఐదేళ్లూ ఉండదు

"గోదావరి నీళ్లను కర్ణాటక, తమిళనాడుకు తరలించేందుకు కుట్రలు జరుగుతున్నాయి. నేను సీఎంగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ ఢిల్లీలో మీటింగ్‌కు పిలిచి అడిగితే, నేను ఒప్పుకోలేదు. తెలంగాణ నీటి వాటాను తేల్చాకే మాట్లాడతానని సూటిగా చెప్పాను. మోదీ మీటింగ్‌కు హాజరుకాలేదు. ఇప్పుడు ఆ కుట్రలు ముమ్మరమయ్యాయి. సీఎం రేవంత్ మాత్రం సప్పుడు చేయడం లేదు" అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాని మోదీ అసూయపడేలా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ వచ్చాక.. రూ.వెయ్యి కోట్లతో వచ్చిన ఓ ఐటీ ప్రాజెక్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని విమర్శించారు. 'కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. ఐదు నెలలు గడిచినా.. ఆరు గ్యారెంటీలు.. పింఛన్ పెంపు లేనేలేదు. కరెంటు కోతలతో ఓ అల్యూమినియం కంపెనీ వేరే ప్రాంతానికి తరలిపోయేందుకు ప్రయత్నిస్తోంది" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజల్ని నూకలు తినమన్న మోదీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. "కాంగ్రెస్ సర్కారుకు తోక, తొండం తెలియదు. బీఆర్ఎస్ హయాంలో వరద కాల్వను రిజర్వాయర్‌గా చేసుకున్నాం. ఇప్పుడు వరదకాల్వలను ఎండబెట్టారు. ఐదు నెలల్లోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ సర్కారు ఆగమాగం చేసింది" అని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పిన వరికి రూ.500 బోనస్ అంతా బోగస్ అని.. కల్యాణలక్ష్మితో తులం బంగారం తుస్ అని ఎద్దేవా చేశారు. పేద విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగిపోయాయని, గురుకులాల విద్యార్థులు కలుషితాహారం తిని అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. నిర్మల్ బహిరంగ సభలో రాహుల్ అబద్ధాలు చెప్పారని కేసీఆర్ విమర్శించారు. రూ.25 వేలు మహిళల ఖాతాల్లో వేస్తున్నామని రాహుల్ చెప్పారని, ఎవరి ఖాతాలోనైనా డబ్బులు పడ్డాయా? అని ప్రశ్నించారు. నిజామాబాద్‌కు ఎంపీగా అర్వింద్ చేసిందేమీ లేదని, పసుపుబోర్డు రాలేదని, దక్కన్ షుగర్‌ను తెరవలేదని విమర్శించారు. రేవంత్ సర్కారు జగిత్యాల జిల్లాను తీసేస్తామంటోందని.. జగిత్యాల జిల్లాగా ఉండాలంటే నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను, పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను, కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

టీ తాగి.. సెల్ఫీలకు చాన్సిచ్చిన కేసీఆర్

మల్యాల, మే 5: నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్‌కు మద్దతుగా ప్రచారానికి బస్సుయాత్రగా బయలుదేరిన కేసీఆర్ మార్గమధ్యంలో జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద ఆగారు. ఇక్కడి టీపాయింట్‌లో దాదాపు గంటపాటు కూర్చుని, టీ తాగారు. సమోసాలు తెప్పించుకుని తిన్నారు. ఈ సందర్భంగా తనతో సెల్ఫీలు దిగడానికి వచ్చిన ప్రజలు, చిన్నారులకు కేసీఆర్ అవకాశమిచ్చారు. వారితో ముచ్చటించారు. ఓ దశలో భద్రతాసిబ్బంది ప్రజలను తోసివేయడంపై స్థానిక నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బందిని ఎందుకు వారించలేదన్నట్లు విమర్శిస్తూ.. "మీలాంటి నాయకుల వల్లే పార్టీ అధికారం కోల్పోయింది" అని మండిపడ్డారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు రిజర్వేషన్లు!

తీవ్రవాదాన్ని, నక్సలిజాన్ని పూర్తిగా అణచివేశామని వెల్లడించారు. ఆదివారం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో, నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాలలో, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో అమిత్ షా ప్రసంగించారు. సికింద్రాబాద్ సభలో 'పెద్దమ్మ తల్లి'కి నమస్కారాలు చేస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కరోనా సమయంలో ప్రజలందరికీ ఉచితంగా టీకాలు అందజేస్తే.. రాహుల్‌బాబా వ్యాక్సిన్లపైనా దుష్ప్రచారం చేశాడని, చివరికి ఆయన, సోదరి కలిసి చీకట్లో టీకాలు వేయించుకున్నారని చెప్పారు.

40 వేల కోట్లతో అభివృద్ధి

తెలంగాణలో రూ.40 వేల కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు అమిత్ షా తెలిపారు. ఇందులో మంచిర్యాల నుంచి ఉట్నూరు మీదుగా ఆదిలాబాద్‌కు బ్రాడ్‌గేజ్ రైల్వే నిర్మాణం కూడా ఉందన్నారు. బీజేపీ హయాంలో చేపట్టిన ప్రత్యేక నిబంధనలతోనే పరిశ్రమల పునరుద్ధరణ జరిగినట్లు చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను పెంచుతామన్నారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 10 సీట్లు పక్కాగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఘనంగా నిర్వహిస్తోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆ విషయం జోలికి వెళ్లవని, ఒవైసీ వాటిని విమోచన దినోత్సవం చేయనిస్తాడా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలన అవినీతిమయం

దేశంలో 70 ఏళ్లు కొనసాగిన కాంగ్రెస్ పాలన అంతా అవినీతిమయమని షా ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల అవినీతి చేసిందన్నారు. రామ మందిర నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం 70 ఏళ్ల పాటు నాన్చుడు ధోరణి అవలంబించిందని.. 2019లో బీజేపీ సర్కారు రెండోసారి కొలువుదీరగానే ప్రధాని మోదీ రామాలయం నిర్మించారని చెప్పారు. మందిరం ప్రారంభోత్సవానికి రాహుల్, ఖర్గేను ఆహ్వానించినా రాలేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తెలంగాణ ప్రజలకు, కశ్మీర్‌కు సంబంధం ఏంటనడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. కశ్మీరు ప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యం ఇచ్చేందుకు ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు. ఐదేళ్లు గడిచినా.. కశ్మీర్‌లో ఎలాంటి సమస్యలు రాలేదని అమిత్ షా గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకుంటామని రాహుల్ చెబుతున్నారని.. అసలు ఆ పార్టీ అధికారంలోకి వచ్చేదే లేదని ఎద్దేవా చేశారు. ఇక అసదుద్దీన్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఏబీసీగా అభివర్ణించారు. ఏ అంటే అసదుద్దీన్ ఒవైసీ, బీ అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మజ్లిసను ఈ రెండు పార్టీలు వ్యతిరేకించవన్నారు. వీరంతా ముస్లిం ఓట్ల కోసమే పనిచేస్తారని తెలిపారు. రిజర్వేషన్లపై తన ప్రసంగాలపైనే ఫేక్ వీడియోలు సృష్టించారని.. వాటిని సీఎం రేవంత్‌రెడ్డి కూడా షేర్ చేశారని షా చెప్పారు. ఈ వీడియోలపై ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. ఫేక్ వీడియోలు తయారు చేస్తే సీఎం వెంట పడకుండా ఉంటారా!? అని ప్రశ్నించారు. తెలంగాణలో మీట నొక్కితే కాంగ్రెసకు ఇటలీలో షాక్ తగలాలని అమిత్ షా అన్నారు.

పసుపు బోర్డు ఇందూరులోనే

పసుపు బోర్డును ఇందూరులోనే ఏర్పాటు చేస్తామని అమిత్ షా ప్రకటించారు. ఈ బోర్డు కోసం ఎంపీ అర్వింద్ ఎంతో కష్టపడ్డారని.. ప్రధాని వెంట పడి ఏర్పాటు చేసే విధంగా చూశారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే పార్లమెంట్ పరిధిలోని రెండు చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హోంమంత్రి ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈ ఫ్యాక్టరీలు మూతపడ్డాయన్నారు. బీడీ కార్మికుల కోసం ప్రత్యేకంగా ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు.

# కఠినంగా 'నీట్'!

ప్రకటించింది. ఈ నెలాఖరులోగా నీట్ 'కీ' విడుదలయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 704 మెడికల్ కాలేజీల్లో 1,07,948 ఎంబీబీస్ సీట్లున్నాయి. ఒక్కో సీటుకు సగటున 21 మంది పోటీ పడుతున్నారు. ఈ ఏడాది కూడా అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ మంది నీట్‌కు హాజరయ్యారు. 13 లక్షల మంది అమ్మాయిలు, 10 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు.

కఠినంగా ఫిజిక్స్ ప్రశ్నలు

నీట్‌లో గత రెండుసార్లు కెమిస్ట్రీ ప్రశ్నలు చాలా కఠినంగా ఉండగా ఫిజిక్స్ తేలిగ్గా ఇచ్చారు. ఈసారి ఫిజిక్స్‌లో థియరీటికల్, ట్విస్ట్ చేసి ప్రశ్నలు ఎక్కువగా ఇచ్చారని, ఈ తరహా ప్రశ్నలను అర్థం చేసుకొని జవాబు ఇవ్వడానికి ఎక్కువ సమయం పడుతుందని విద్యార్థులు అంటున్నారు. కెమిస్ట్రీ ప్రశ్నలు తేలిగ్గా ఇచ్చారని చెబుతున్నారు. జువాలజీ నుంచి రెండు ప్రశ్నలు సిలబ్‌సలో లేనివి ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. ఇప్పటిదాకా బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల క్రమాన్ని బట్టి మొదటి ర్యాంకు ఇచ్చేవారు. ఈసారి ఆ పద్ధతి మార్చారు. బోటనీ, జువాలజీలో అందరూ సరైన జవాబులిచ్చి.. సమంగా మార్కులు సా?ధిస్తున్నారు. దాంతో కఠినంగా ఉండే ఫిజిక్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి ర్యాంకును నిర్ణయించనున్నారు.

%నాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

440-450 వస్తే కన్వీనర్ సీటు ఖాయం!

ఈ ఏడాది పూర్తి మార్కులు (720) సాధించడం సాధ్యం కాకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో రెండుసార్లు 710-720 మధ్య చాలామంది స్కోర్ చేశారని, ఈసారి 700 దాటడం కష్టమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో 8,490 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ఈ ఏడాది మరికొన్ని పెరిగి 9 వేలకు చేరే అవకాశం ఉంది. రాష్ట్రం నుంచి ఈ ఏడాది సుమారు 80 వేల మంది పరీక్ష రాసినట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు వస్తే చాలని నిపుణులు చెబుతున్నారు. గత ఏడాది 450 మార్కుల వరకు ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. నీట్ రాసిన విద్యార్థుల సంఖ్య బట్టి తెలంగాణలో ఒక్కో సీటుకు సగటున 8 మంది పోటీపడుతున్నారు.

ఇన్విజిలేటర్లతో చిక్కులు!

మెజారిటీ పరీక్షా కేంద్రాలను సీబీఎసఈ స్కూళ్లలో ఏర్పాటు చేశారు. అక్కడ ఇన్విజిలేటర్లుగా వచ్చినవారికి సరైన శిక్షణ ఇవ్వలేదని, కొన్నిచోట్ల వారు బాగా డిస్టర్బ్ చేశారని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ మెరిడియన్ స్కూల్ పరీక్షా కేంద్రంలో గడియారం సరైన సమయం చూపకపోవడంతో 20 నిమిషాలు ఆలస్యంగా పేపరు ఇచ్చారు. నీట్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు జరిగింది. పరీక్షా కేంద్రానికి గంట ముందే రావాలన్న నిబంధన ఉంది. 1.30 తర్వాత విద్యార్థులను పరీక్షా హాలులోకి అనుమతించలేదు. ఎండకు విద్యార్థులు, తల్లిదండ్రులు అల్లాడిపోయారు. కొన్ని కేంద్రాల్లో మంచినీటి సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు.

ఫిజిక్స్ బాగా ఇబ్బంది పెట్టింది

ఎప్పుడూ రసాయనశాస్త్రం నుంచి కఠినమైన, తికమకపెట్టే ప్రశ్నలు అడిగేవారు. ఈసారి భౌతికశాస్త్రం నుంచి అటువంటి ప్రశ్నలు అడిగారు. గతంలో మాదిరిగా ఎక్కువ స్కోర్ చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 700 మార్కులు పైగా తెచ్చుకోవడం ఈసారి అంత తేలిక కాదు. మన దగ్గర 80 వేల మంది హాజరైతే 20 వేల మందే చాలా గట్టిగా ప్రిపేర్ అయ్యేవారుంటారు. 440 మార్కులపైన తెచ్చుకోగలిగితే కన్వీనర్ కోటాలో సీటు వస్తుంది. గత ఏడాది నీట్ కటాఫ్ 137 మార్కులు ఉండగా.. ఈసారి అది 140-145 మధ్య ఉండే అవకాశం కనిపిస్తోంది.



## కాంగ్రెస్‌కు కు ఓటు ఇవ్వండి

# రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం

చేయ్యాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూడలేక అక్కాసుతో మహిళకు ఉచితంగా బస్సులో ప్రయాణం కల్పిస్తే. దాన్ని తప్పు పట్టడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మల్ జన జాతర బహిరంగ సభలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామని మొదటిది మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం. ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షలకు పెంచడం. రూ 500 కే సిలిండర్ పంపిణీ. పేదలకు గృహలక్ష్మి పథకం కింద సొంత స్థలం ఉంటే ఐదు లక్షలు కేటాయించడం జరిగిందన్నారు.

ఈనెల తొమ్మిది లోపు రైతులకు రైతు భరోసా కింద మిగిలినవారికి డబ్బులు ఖాతాలో వేస్తామన్నారు. ఆగస్టు 15 నాడు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్నారు. తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డేనని తెలంగాణ పౌరుషానికి మోడీతో జరుగుతున్న ఎన్నికలుగా గుర్తించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆదివాసి మహిళా బిడ్డ ఆత్రం సుగుణను లక్ష మెజార్టీతో గెలిపించాలని పేరుపేరునా ఓటర్లను కోరారు. స్వతంత్రం వచ్చి 70 ఏళ్ల చరిత్రలో అదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీ కూడా మహిళకు టికెట్ ఇవ్వలేదని ఒ పేదింటి ఆదివాసి మహిళను కాంగ్రెస్ భారీ దింపిందని గుర్తు చేశారు..వెనుకబడిన అదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని బహిరంగ సభలో హామీ ఇచ్చారు.

అంతకుముందు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ %ూ
%పదేండ్ల లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలను భ్రష్టు పట్టించి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం కడుపుకుందని ఆరోపించారు. మరోసారీ బిజెపి అధికారంలోకి వస్తే ఆర్ఎస్ఎస్ సాంగ్ సూచనల మేరకు రాజ్యాంగాన్ని మార్చేసి రిజర్వేషన్లు రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు . దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని అందుకు అనుగుణంగా ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పరిరక్షించి 50 శాతం ఉన్న రిజర్వేషన్లను మరింత పెంచి అన్ని వర్గాల పేదలకు పంచుతాం. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం. అందుకు అనుగుణంగా పీజీ డిప్లొమా చేసిన వారిని గుర్తించి వారికి ఏడాది పాటు ఉచిత శిక్షణను ఇచ్చి ప్రైవేట్ కంపెనీలో గాని ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

16 లక్షల కోట్ల రూపాయలను బడా కంపెనీలకు మాఫీ చేసిందని అదే డబ్బులను 25 కోట్ల మంది ప్రజలకు పంపిణీ చేయవచ్చని గుర్తు చేశారు . పేదవారిని గుర్తించకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం వృథా చేసిందని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వానికి దళిత ఆదివాసుల బీసీల మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఆదాని అంబానీలకు లాభం చేకూర్చేలా అన్ని రంగాలను ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతుందని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రవేశపెడుతున్న ఆరు సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేఅమలు చేస్తామన్నారు. దేశంలో మిగిలిపోయిన 30 లక్షల ఉద్యోగాలను యువతకు భర్తీ చేస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఐఏఎస్ ఐపీఎస్ లలో అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తున్నారని తమ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు. ఆదివాసులకు మైనార్టీలకు బీసీలకు ఐఏఎస్ ఐపీఎస్ లలో చర్చి ఎందుకు వారికి పెద్ద పీట వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాల హక్కులను కాలరాశి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు చేస్తుందని ఆయన నిప్పులు చేగరారు. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన రెండు విడతల పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమికి మెజార్టీ సీట్లు రానున్నాయని ఆయన జోష్యం చెప్పారు.

# రాష్ట్రంలో ఐదు రోజులపాటు వర్షాలు

సూర్యుడి భగభగలనుంచి ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రానున్న ఐదురోజులపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయింది. అయితే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా వీచే అవకాశం ఉన్నట్లు చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి సహా పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు పేర్కొంది.

# తెలుగుదేశం మండల పార్టీ సమావేశం...

## -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఏకగ్రీవ తీర్మానం

**సూర్యాపేట/నేరేడుచర్ల/మే 05 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మండల తెలుగుదేశం పార్టీ సమావేశం నేరేడుచర్ల పట్టణంలో నిర్వహించినారు. ఇట్టి సమావేశానికి మండల ప్రధానకార్యదర్శి పచ్చిపాల వెంకన్న యాదవ్ అధ్యక్షత వహించగా మండల కమిటీ,అన్ని గ్రామ కమిటీల బాధ్యులు హాజరై వారి అభిప్రాయం తెలిపి జరుగబోయే ఎన్నికల్లో కుందూరు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఏకగ్రీవ తీర్మానం చేసినారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి , నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేయవలసిన ఆవశ్యకత గురించి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డికి మద్దతు తెలిపి టీడీపీ కార్యకర్తల శక్తిమేరకు కృషి చేసి వారి గెలుపు కోసం పని చేశామని అతి తక్కువ సమయంలో పార్లమెంటు ఎన్నికలు రావడం వల్ల మరొక పార్టీకి మద్దతు తెలియజేయడం సరైనది కాదనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యంగ్ డైనమిక్ రేవంత్ రెడ్డి సారధ్యంలో అలుపెరగని పోరాట యోదులు , ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత రాష్ట్ర భారీనీటిపారుదల , సివిల్ సప్లయ్ మంత్రి మన ఉత్తమన్న నాయకత్వంలో నేరేడుచర్ల మండలం అభివృద్ధి చెందునగును ,మన లాంటి పేదలకు న్యాయం చెందుతదనే సదుద్దేశంతో ఈరోజు తెలుగుదేశం పార్టీ మద్దతు తెలియజేయాలని టీడీపీ పార్టీయే ప్రాణమని బావించే మనం మద్దతు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ , గ్రామ పార్టీ బాధ్యులు మరియు నేరేడుచర్ల పట్టణ పార్టీ నాయకులు సిరికొండ కోటయ్య , యడవల్లి వెంకటకృష్ణ, చందమళ్ళ వెంకన్న , సామ సైదులు, పేరం దాసు,యడవల్లి వెంకటకృష్ణ , సైదాచారి , బొలిశెట్టి లింగయ్య , మాలోతు సైదానాయక్ , మాలోతు లఘుపతీ , మాలోతు బాషా , మాలోతు శంకర్ ,



కర్నె నాగిరెడ్డి , తెలుగు యువత మండల అధ్యక్షులు బొలిశెట్టి శంకర్ వర్మ ,మహిళా కార్యకర్తలు చందమళ్ళ పూలమ్మ , నాగమళ్ళ సావిత్ర , పత్తిపాటి నాగమ్మ, ఆవుల వీరమ్మ, పేర? జ్యోతి , శివనేని భారతమ్మ , రాయి భాగ్యమ్మ , బూషి లచ్చమ్మ , చందమళ్ళ అనసూర్యమ్మ , బూషి వెంకట రమణ , రాయి దుర్గ , బూషి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 25వ డివిజన్. నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**జ్యోతి నగర్ మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

25వ డివిజన్ లయన్స్ క్లబ్ వద్ద శాసనసభ్యులు రాజఠాకూర్ పెద్దపల్లి .అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ సమక్షంలో దాసరి సాంబమూర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జోనల్ క్లస్టర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ ప్రెసిడెంట్ తిప్పరాపు శ్రీనివాస్ సమక్షంలో పంపు హౌస్ కార్మికులు దావనపల్లి రాజేశం మరియు సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరినారు.అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు శారదా నగర్ లో ఇంటింటి ప్రచారం చేసినారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూర్వ 45వ డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి, క్లస్టర్ సుతారి లక్ష్మణ్ బాబు, గుమ్మడి రవి,పడాలా శంకర్, కాదర్ల శ్రావణ్,ఉడే రాజ్యలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.



## ఊరు ఊరు బిఆర్ఎస్ పార్టీ జోరు







**మహబూబాబాద్ జిల్లా/ గంగారం కొత్త గూడ/ మే5(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ పార్లమెంట్ %దీ=ా% పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గారి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఊరు ఊరు కారు జోరులి అనే విదంగా ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మానబోయిన వేణు ఆధ్వర్యంలో కొత్తగూడ మండలం లోని మొండ్రాయిగూడెం. బోరింగ్ తండా. గుండం గ్రామాలలో ఉపాధి హామీ కూలీ ల వద్దకు హమాలీ కార్మికులను గ్రామస్తులను కలిసి అప్పుడు ఎట్లా ఉండే తెలంగాణ ఇప్పుడు ఎట్లాయింది తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వం లో ఏ విదంగా ఉంది రేవంత్ ప్రభుత్వం లో ఏ తీరుగా ఉందని ప్రజలను అడుగుగా స్థానిక ప్రజలు మాట్లాడుతు నమ్మి నానపోస్తే పుచ్చి పూర్లయిందని ఆరు గ్యారంటీ లని చెప్పి అర చేతిలో వైకుంటాం ఈ నాలుగు నెలలోనే చూపించారాని అంటూ కచ్చితంగా ఈసారి కారే రావాలని సారే కావాలని జై తెలంగాణ అంటూ నినాదాలు చేసారు ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్. మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న. పసునూటి సాంబయ్య.మాజీ వార్డు మెంబెర్ ఫుల్ సింగ్.BRSపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి, బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్

**మెదక్ బ్యూరో, తూప్రాన్ మే 5 ( అక్షరం న్యూస్:**



తూప్రాన్: పదేళ్ల పాలనలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజల సంక్షేమం కోసం చేసిందేమీ లేదని ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాలలు అభివృద్ధి చెందాలంటే ఆది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో దేశంలో అనేక గొప్ప ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను అందించిన ఘనత తమదని అన్నారు. రాజ్యాంగం రక్షించబడాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవాలన్నారు. పేదోళ్ల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన లక్ష్యం కావాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటేసి మెదక్ అభ్యర్థి నీలంమధు ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

### -బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 05 అక్షరం న్యూస్:**

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమోస శ్రీనివాస్ కోసం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రామగిరి మండలం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలోమండల శక్తి కేంద్రంఅధ్యక్షులు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమోస శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అలాగే మంథని కి 7వ తేదీ మంగళవారం రోజున బిజెపి రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ప్రచారంలో భాగంగా వస్తున్నారు..ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలను విద్యార్థులను రైతులను కార్మికులను తరలించాలని అన్నారు..బిజెపి వల్లే దేశంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తుంది అంటే నరేంద్ర మోడీ పరిపాలన ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్య ప్రకాష్, అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్,మండల ఇంచార్జ్ చిలువరి సతీష్, పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, దొంతుల సురేష్,తోట్ల రాజు, కొండు లక్ష్మణ్, మెరుగు శ్రీకాంత్, ధీరజ్, పిడుగు రాజు, కొప్పుల క్రాంతి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం అభివృద్ధి

**బీజేపీకి 4 వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చుతుంది**

**అన్ని రంగాలను ప్రవేటీకరణ చేస్తున్న బీజేపీ**

**విజయరమణా రావు సారద్యంతో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలుపు తద్యం**

**కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జీ ఆరెపల్లి మోహన్..రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్**

**పెద్దపల్లి ప్రతినిధి మే 5 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ తోనే పేదల సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జీ,మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ధీమా వ్యక్తం చేశారు.మరో ఇంచార్జీ రొయ్యలపల్లి మల్లేష్ గౌడుతో కలిసి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెనులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడుతూదేశంలోని అన్ని రంగాలను బీజేపీ ప్రవేటీకరణ పేరుతో అమ్మకాలకు పెట్టుతున్నారని విమర్శించారు. బీజేపీకి 4 వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చుతుందని ఆరోపించారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన వాగ్దానాలైన ఆరు గ్యారెంటీలకు ఇప్పటికే ఐదు గ్గారెంటీలు అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల మానిఫెస్టోలో పొందపరిచిన ప్రతీ వాగ్దానాన్ని తూచ తప్పకుండా అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కోన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలుపుతోనే అన్ని వర్గాలకు సంక్షేమం సాద్య మవుతుందన్నారు.పదేల్లు పరిపాలించిన బీజేపీ ప్రభుత్వం క్రూడాయిల్ ధరలు తగ్గినా ప్రజలమీద ఆయిల్ భారాన్ని మాత్రం ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు.బీజేపీ చేప్పేమాటలకు చేసే పనులకు పొంతన ఉండదన్నారు.ఇక బీఆర్అస్ ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకు ఆచ్చిన హామీలను అమలు చేయకపొవడంతోనే ప్రజలు బుద్దిచెప్పి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారని అన్నారు.కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఏఒక్క ప్రాజెక్టు కూడా ఇంతవరకు చెక్కుచెదరేదన్నారు.కాని బీఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్ తన మెదడును పెట్టి నిర్మించాను అని ప్రఘల్బాలు చెప్పుకున్న కాళేశ్వరం



ప్రాజెక్టు నేడు కూలిపోయే పరిస్థితి దాపరించిందన్నారు.ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు అత్తధిక మేజార్టి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అసత్యాలు ప్రచారం చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను పక్కన పెట్టి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్,మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,టీపీసీసీ సెక్రటరీ భూషనవేణ రమేష్ గౌడ్, మైనారిటీ నాయకుడు అక్బర్ అలీ,మహిళా నాయకురాళు ఈర్ల స్వరూప కౌన్సిలర్లు తూముల సుభాష్,నెత్తెట్ల కుమార్,తాడూరి శ్రీమాన్,బొడ్డుపల్లి శ్రీనివాస్,నాయకులు దొడ్డుపల్లి జగదీష్,కొలిపాక సంపత్,కుమార్ గౌడ్,నదీం,అస్లాం,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్ల కొరకు జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం



**సూర్యాపేట/నేరేడుచర్ల/మే 05 (అక్షరం న్యూస్):-**

ఓ ఆర్ ఎస్ పాకిట్ల లోటుని వాటి పంపిణీకి త్వరితగతిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా వైద్యాధికారి శ్రీ కోటాచలంని తక్కెళ్ళ నాగార్జున ఆదివారం కోరడం జరిగింది. జిల్లా వైద్య అధికారితో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని ఆశా వర్కర్లు, ప్రాథమిక వైద్య సిబ్బంది ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య దృష్ట్యా కష్టపడి పనిచేస్తున్నారని, వారికి ఓ ఆర్ ఎస్ తదితర మందులను పంపిణీ చేసి గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు ఊతం ఇవ్వాలని కోరడం జరిగింది. సదరు అధికారి స్పందిస్తూ, రెండు మూడు రోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయని, వైద్య సిబ్బంది సేవలనువినియోగించుకుంటున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తేవాల్సిందిగా సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదు

### - పోలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్

కరీంనగర్, తిమ్మాపూర్ మే 05 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని ఓటర్లకు వివరించారు.కేంద్రంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేస్తున్న రాజేందర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించి లోక్ సభ కు పంపించాలని అన్నారు.బీజేపీ ప్రభుత్వం మతతత్వం రాజకీయం చేస్తూ ప్రజలపై దగా, మోసం చేస్తూ అన్యాయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరాడుతుంది.రైతుల కోసమే కొట్లాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పొలంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచింది తప్ప తుంచలేదు

**కేంద్రంలో కర్ఫిలు పెట్టె కాంగ్రెస్ వద్దు కలిసి మెలిసి**

**ఉండే బీజేపీ ప్రభుత్వమే మనకు కావాలి**

**చేవెళ్ల ప్రజాల చిరకాల నేస్తమైన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి**

**అండగా ఉందాం అఖండ మెజారిటీతో గెలిపించుకుందాం**

**ప్రపంచదేశాలకు పెద్దన్న పాత్ర పోషించే మోదీజీ నీ మరోసారి ప్రధానిని చేసుకుందాం**

**వికారాబాద్ నియోజకవర్గం లికోఆర్డినేటర్ "వడ్ల నందు**

**కోట్ పల్లి మండల పరిధిలోని లిజిన్నారం,రాంపూర్,**

**కంకణాలపల్లి, కొత్తపల్లిలి గ్రామాలలో ఎన్నికల ప్రచారం**



**వికారాబాద్,మే 05 అక్షరం న్యూస్ :**

మహర్షి మోడీ నాయకత్వంలో భారతదేశానికి ఎంతో ప్రాధాన్యత వచ్చిందని ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ శాంతియుతంగా కొనసాగుతున్న బీజేపి ప్రభుత్వమే మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలన్నారు.బ్యాలెట్ లో రెండవ నంబర్ లో ఉన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు.గడిచిన కాంగ్రెస్ పాలనలో కష్టాలు పడ్డ ప్రజలను చూసి భారతదేశానికి కావలసిన సుస్థిర ప్రభుత్వాన్ని నిర్మించుకొని ప్రజా అవసరాల దృష్ట్యా గల్లీ నుండి ఢిల్లీ వరకు సంక్షేమ సౌలభ్యాన్ని బిజెపి ప్రభుత్వం అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ బందయ్య, మాజీ సర్పంచులు నర్సింలు గుప్తా, నాగారం శ్రీశైలం, సీనియర్ నాయకులు పతంగి పాండు, రాజు, మోహన్ రెడ్డి, శివకుమార్, బాలరాజు, జగన్ రెడ్డి, కొత్తపల్లి బాలరాజ్, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ పార్లమెంటులో త్రిముఖ పోటీ.

**రోజురోజుకు మారుతున్న సమీకరణలు.**
**స్థానిక స్థానికేతర నినాదం ఎంతవరకు పనిచేస్తుంది.**
**సామాజిక వర్గ ఎత్తుగడ ఫలిస్తుందా.**
**నాగర్ కర్నూల్ గడ్డన ఎగిరే ది ఏపార్టీ జెండా అంతు చిక్కని ఓటరు నాడీ.**

నాగర్ కర్నూల్ మే 5 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లో నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ ఒకటి. ఈ నియోజకవర్గం పునర్విభజన తర్వాత ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది . ప్రస్తుతం జరుగుతున్న 18 వ లోక్ సభ ఎన్నికలకు ఈ నియోజకవర్గం నుండి 19 మంది పోటీ పడుతున్నారు, ప్రధానంగా కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టీ పీసీసీ సీనియర్ నేత డాక్టర్ మల్లు రవి. బిఆర్ఎస్ నుండి విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్. కుమార్ పోటిలో ఉండగా బిజెపి నుండి ప్రస్తుత ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు పోతుగంటి భరత్ పోటీ చేస్తున్నారు. ఈ త్రిముఖ పోటీలో విజయం ఎవరిని వరిస్తుంది ఓటర్ మహాశయులు ఎవరిని ఆదరిస్తారనేది చర్చనీయాంశంగా మారింది .ఈ నియోజకవర్గంలో అనేక రకాల వనరులు ఉన్న గతంలో ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించిన లోక్ సభ సభ్యులు సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టకపోవడంతో వాటిని సద్వినియోగం లోకి తీసుకరాలేదని విమర్శ ఉంది. నియోజకవర్గంలో నల్లమల అటవీ ప్రాంతం చాలా విస్తారంగా ఉండడంతో కలప పుష్కలంగా లభిస్తుంది ఈ కలపను ఆధారంగా చేసుకుని కాగిత పరిశ్రమ ఏర్పాటు చేయాలని చాలా కాలం నుండి ఈ ప్రాంతవాసుల డిమాండ్. సిమెంట్ పరిశ్రమ నెలకొల్పడానికి కావలసిన ముడిఖనిజ పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి వీటిని సద్వినియోగం చేసుకుని సిమెంట్ పరిశ్రమను నెలకొల్పాలని ఈ ప్రాంత వాసుల ఆకాంక్ష కానీ వీటి గురించి ఆలోచించిన నాథుడే లేడు, దీంతోపాటు ఎంతో కాలంగా ఊరించి ఉడికిస్తున్న గద్వాల నుండి మాచర్ల రైల్వే లైన్ అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది. ఈ సమస్యలన్నింటినీ సత్వరమే పరిష్కరించాలని ఈ ప్రాంతవాసుల ప్రధాన డిమాండ్ .కానీ ఇప్పటివరకు గెలిచిన ఏ ఒక్క నాయకుడు కూడా దీని గురించి ఆలోచించలేదు.

నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి గెలుపొందిన నాయకులు.

1952 నుంచి 1962 వరకు ద్విసభ్య నియోజకవర్గంగా కొనసాగిన ఈ నియోజకవర్గ 1962 నుంచి నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంగా ఏర్పాటు కావడం జరిగింది. వాటి నుండి నేటి వరకు ఈ ప్రాంతం నుంచి పార్లమెంట్ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించిన వారి జాబితా ఈ విధంగా ఉంది 1962 లో జే రామేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుండి 1967లో జే ముత్యాల్ రావు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ గా ఎన్నికయ్యారు 1971లో భీష్మదేవ్ తెలంగాణ ప్రజా సమితి నుండి విజయం సాధించారు 1977లో భీష్మ దేవ్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు .1980లో మల్లు అనంత రాములు కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందగా. 1984లో వి తులసి రామ్ తెలుగుదేశం పార్టీ నుంచి విజయం సాధించారు. 1989 ఎన్నికలలో మల్లు అనంత రాములు కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించారు. 1991లో మల్లు అనంత రాములు మృతి చెందడంతో 1991 ఉపఎన్నికల్లో తన సోదరుడు మల్లు రవి కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించారు. 1996లో మందా జగన్నాథం తెలుగుదేశం పార్టీ విజయం సాధించగా .1998 లో మల్లు రవి కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించారు. 1999. 2004 . ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుండి 2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి మందా జగన్నాథం విజయం సాధించారు.

2014 ఎన్నికలలో నంది ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించగా. 2019 ఎన్నికలలో ప్రస్తుతం ఎంపీ పోతుగంటి రాములు టిఆర్ఎస్ పార్టీ నుండి విజయం సాధించి ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరారు .

గత పార్లమెంటు ఎన్నికల్లో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్లు.

2019 ఎన్నికలలో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన పోతుగంటి రాములు కు 4 లక్షల 99 వేల 672 ఓట్ల తో ప్రథమ స్థానం సాధించి గెలుపొందగా రెండో స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మల్లురవి 3 లక్షల 9 వేల 924 ఓట్లను సాధించారు.భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బంగారుశృతికి 1 లక్ష 29 వేల 021 ఓట్లు వచ్చాయి. 13 వేల 5 వందల 25 మంది ఓటర్లు నోటాకు ఓటు వేశారు.1,89 748 ఓట్ల మెజార్టీతో పోతుగంటి రాములు విజయం సాధించారు.









ప్రస్తుత పరిస్థితుల్లో ఏపార్టీ ని విజయం వరిస్తుంది.

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఏ పార్టీ విజయం సాధిస్తుంది రోజురోజుకు మారుతున్న రాజకీయ సమీకరణలు ఎవరికి లాభం చేకూరుస్తుంది అనేది ప్రధాన అంశం. ఈ ఎన్నికలలో ఒకరిపై ఒకరు ఘాటు విమర్శనాస్త్రాలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలలో ఈ పార్లమెంట్ నియోజకవర్గ నుండి ప్రాతినిధ్యం వహించిన వారిలో మందా జగన్నాథం పోతుగంటి రాములు తప్ప మిగతా వారందరూ స్థానికేతరులు కావడం వల్లనే ఈ ప్రాంతం గురించి అంతగా పట్టించుకోలేదన్న విమర్శ కూడా ఉంది . ఈ ఎన్నికల్లో అది ఏ మేరకు ప్రభావం ఉంటుందో వేచి చూడాలి, సామాజిక వర్గ అభిప్రాయ బేధాలు ప్రజల మధ్య తీసుకురావాలన వ్యూహరచన చేస్తున్నారన్న చర్చ కూడా జరుగుతుంది.

పార్లమెంట్ నియోజకవర్గం పరిధి.

ఈ నియోజకవర్గంలో. గద్వాల.అలంపూర్.వనపర్తి .కొల్లాపూర్. నాగర్ కర్నూల్. కల్వకుర్తి. అచ్చంపేట. 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీల బలాబలాలు.

ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటింగ్ సరళి గెలుపొందిన అభ్యర్థులకు వచ్చిన ఓట్లు పోలైన ఓట్లను నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 38, వేల 133 ఓట్లకు గాను 1, 88, 4 10 ఓట్లు గత ఎన్నికల్లో పోలైన ఓట్లు ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కి 87 1 61 ఓట్లు టిఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డికి 81 వేల 9 13 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి కే కుమార్ కు 4వేల9 వందల14 ఓట్లు బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థికి కేవలం 1955 కోట్లు వచ్చాయి నోటా కు 112 2 ఓట్లు రాగా మిగతా ఓట్లు స్వతంత్ర అభ్యర్థులకు వచ్చాయి. అలంపూర్ నియోజకవర్గంలో 2 లక్షల 39 వేల 79 ఓట్ల గాను 1లక్ష 96 వేల 7 వందల 97 ఓట్లు పోల్ కాగా బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు కు 1లక్ష 04 వేల 060 ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ కు 73 వేల 4 వందల 87 ఓట్లు. బిఎస్పి అభ్యర్థి ఆర్ ప్రసన్నకు 6 వేల 82 ఓట్లు. బిజెపి అభ్యర్థి రాజగోపాల్ కు 4 వేల 7 వందల 1 1 ఓట్లు. నోటా కు 2 వేల 013 ఓట్లు వచ్చాయి .ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పై బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు విజయం సాధించారు.

అచ్చంపేట నియోజకవర్గం లో 2 లక్షల 4 వేల 7 వందల 621ఓట్లకుగాను కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వంశీ కృష్ణకు 1 లక్ష 15 వేల 3 వందల 37 ఓట్లు . బి ఆర్ ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు కు 66 వేల 011 ఓట్లు .బిజెపి నుంచి పోటీ చేసిన సతీష్ మాదిగ కు 4 వేల 2 వందల 67 ఓట్లు . నోటాకు 2 వేల 8 వందల 33 ఓట్లు వచ్చాయి. వంశీకృష్ణ బి ఆర్ ఎస్ అభ్యర్థి పై విజయం సాధించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 2 లక్షల 42వేల, 9 వందల 62 ఓట్లకు గాను 2 లక్షల 1వెయ్యి 5 వందల 91 ఓట్లు పోలయ్యాయి .వీటిలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి 75 వేల 8 వందల 58 ఓట్లు . బిజెపి నుండి పోటీ చేసిన తల్లోజు ఆచారి కి 70 వేల 448 ఓట్లు. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన జైపాల్ యాదవ్ కు 42 వేల 8 వందల 47 ఓట్లు వచ్చాయి ఎన్నికల్లో కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించారు .

కొల్లాపూర్ నియోజకవర్గంలో 2 లక్షల 38 వేల 4 వందల 59 ఓట్ల గాను కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో దిగిన జూపల్లి కృష్ణారావుకు 93 వేల 6 వందల 09 ఓట్లు బిఆర్ఎస్ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డికి 63 వేల 6 వందల 78 ఓట్లు. బిజెపి నుండి పోటీ చేసిన సుధాకర్ రావు కు 20 వేల 3 వందల 89 ఓట్లు వచ్చాయి . స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శిరీష ఎలియాస్ బర్రెలక్క కు 5 వేల పై చిలుకు ఓట్లు వచ్చాయి .ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు విజయం సాధించారు.

వనపర్తి నియోజకవర్గంలో 2లక్ష72 వేల 6 వందల 53 ఓట్ల గాను 2 లక్షల 13 వేల 1 వంద 64 ఓట్లు పోలయ్యాయి. వీటిలో కాంగ్రెస్ అభ్యర్థి మేఘా రెడ్డి కి 1లక్ష 07 వేల 1 వంద 15 ఓట్లు రాగా .టిఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డికి 81 వేల 7 వందల 95 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి కి 9185 ఓట్లు బిఎస్పి అభ్యర్థి కి 3982 ఓట్లు వచ్చాయి నోటా కు 2013 ఓట్లు .కాంగ్రెస్ అభ్యర్థి మేఘా రెడ్డి విజయం సాధించారు. గద్వాల నియోజకవర్గంలో. 2 లక్షల 55 వేల 8 వందల 66 ఓట్ల గాను బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణమోహన్ రెడ్డికి 94 వేల097 ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థి సరిత తిరుపతయ్య కు 87 వేల 061 ఓట్లు వచ్చాయి .ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ నుంచి పోటీ చేసిన రంజిత్ కుమార్ కు 13,4 54 ఓట్లు వచ్చాయి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి పై విజయం సాధించారు. ఇది గత డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్లు. విజయం సాధించిన పార్టీలు. ఈ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో కేవలం రెండు మాత్రమే బిఆర్ఎస్ విజయం సాధించగా ఐదు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీకి 6 లక్షల 39 వేల 6 వందల 28 ఓట్లు. బిఆర్ఎస్ పార్టీకి 5 లక్షల 34 వేల 4 వందల 01 ఓట్లు భారతీయ జనతా పార్టీకి 1 లక్షల 18 వేల 5 వందల 13 ఓట్లు.బిఎస్పీ కి 20 వేల 5 వందల 61 ఓట్లు . నోటా కు 7 వేల 9 వందల 89ఓట్లు. ఇతరులకు 67 వేల 7 వందల 43 ఓట్లు ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాగ్ (ఏఐఎస్బి) కు 13 వేల 4 వందల 54 ఓట్లు . మొత్తం 14 లక్షల 2 వేల 2 వందల 89 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, మొత్తం 17 లక్షల 34 వేల 773 ఓట్లు ఈ పార్లమెంట్ నియోజకవర్గ లో ఉన్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకి 1లక్ష 5 వేల 2 వందల 27 ఓట్లు ఎక్కువ వచ్చాయి.ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు కూడా జరిగాయి బిఆర్ఎస్ ఎం పి రాములు బిజెపి లో చేరి తన కుమారుడు భరత్ కుమార్ .బిజెపి టికెట్ దక్కించుకొని బరిలో ఉండగా. డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎంపి అభ్యర్థి గా పోటీ లో ఉన్నారు . కాంగ్రెస్ పార్టీ నుండి ఆపార్టీ సీనియర్ నేత డాక్టర్ మల్లు రవి బరిలో ఉన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత చాలా మంది ముఖ్య నాయకులు ఆ పార్టీని వీడి ఇతర పార్టీల లో చేరారు . మరి ప్రజలు ఎవరిని ఆదరిస్తారో లేచి చూడాలి.

# రెండు లక్షల రూపాయలు ఆగస్టు నెల వరకు మాఫీ చేస్తాం

## ఎమ్మెల్యే కాంతారావు

మద్నూర్ /మే 05(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కోసం ఎమ్మెల్యే కాంతారావు, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, కాసుల బాలరాజ్ మద్నూర్ మండలంలోని పలు గ్రామాలు పెద్ద తడుగురు, చిన్న తడుగుర్, ఖరాగ్, అంతపూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం తో అన్ని వర్గాల సహకారం తో తెలంగాణా రాష్ట్రంలో 16 ఎంపీ సిట్లను కాంగ్రెస్ పార్టీ విజయ కేతానం సాధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల యొక్క నిర్లక్ష్యం మూలంగా గ్రామాలు అభివృద్ధి లేక ప్రజలకు సౌకర్యాలు లేక ప్రజలు సమస్యలతో బాధపడటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికి గ్రామాలలో మురికి కాలువలు, డ్రైనేజి వ్యవస్థ, మంచి నీటి వ్యవస్థ, రోడ్డు మార్గలు లేక గ్రామ స్థాయి ప్రజలు జీవనం కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే నేను గ్రామాలపై ప్రజల యొక్క జీవనా విధానం పై దృష్టి సారించి అవసరమగు చోట నూతన సిసి రోడ్లు మంజూరు చేసి గ్రామాలలో సిసి రోడ్డు మార్గాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాలకు గ్రామాలలో స్వంత ఇల్లు లేకపోవడం గత పాలకులు 10 సంవత్సరాలు మాయ మాటలు చెప్పి ఓట్లు రాబట్టుకోవడం తప్ప ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇచ్చిన దాకలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత మెరుగైన వైద్య సేవాలు, ప్రతి ఇంటికి 200 వందల ఉచిత కరెంటు మాఫీ పథకం, రైతు బందు , పథకాలు అమలు చేస్తున్న విషయాన్నీ గ్రామ ప్రజలకు తెలియజేశారు.

జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గతంలో ఎంపీ గా ఉన్నపుడు ఇక్కడ ప్రాంత అభివృద్ధి పర్చిన విషయాన్నీ తెలియజేశారు. ప్రతి ఒక్కరు అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కోసం చెయ్యి (హస్తం ) గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఇక్కడ ప్రాంతానికి చెందిన బిబి పాటిల్ 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి పై దృష్టి పెట్టక తన వ్యాపార రంగాన్ని అభివృద్ధి పర్చుకోవడం జరిగింది. ప్రాంత అభివృద్ధి పై చిత్తశుద్ధి లేని బిబి పాటిల్ కు ప్రజలు తగిన బుద్ది కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చెప్పాలని కోరారు. ఇక్కడ ప్రాంతం పై అవగానా ఉన్న, ఇక్కడ ప్రాంత ప్రజలతో మంచి పట్టు ఉన్న సంబంధాలు ఉన్న షేట్కార్ కు తమ యొక్క మద్దతు కల్పించాలని కోరారు. ఎంపీ గా ఉన్నపుడు షేట్కార్ లింగాయత్ సమాజానికి వారి యొక్క పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండటానికి లింగాయత్ వర్గం ను ఓసి నుండి బిసి - డి లో రిజర్వేషన్ కల్పించిన షేట్కార్ కు లింగాయత్ సమాజం రుణపడి ఉండాలని కోరారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణి ఆగిపోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల తరువాత గ్రామాలలో అర్హులైన వారికి నేను స్వయంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లలో సంతోషం ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సేవా కోసం



రాజకీయంలోకి వచ్చాను మీ యొక్క ఆశీర్వాదం తో గెలుపొందారు. మీ యొక్క ఋనాన్ని ఎప్పటికి మర్చిపోకుండా సదా మీ యొక్క సేవా కోసం అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయం తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు ఆయా పార్టీల యొక్క మాయ మాటలకూ ప్రభోలకు లొంగకుండా పేదలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేట్కార్ గెలుపు కోసం చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెల్పించాలని కోరారు.

ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ గ్రామ ప్రజలకు బీజేపీ, బి. ఆర్. ఎస్. నాయకుల మాటలు నమ్మవద్దని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ యువ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు సేవాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారు. అలాగే ఎంపీ కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి షేట్కార్ గెలుపులో భాగస్వామ్యం కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నపుడు ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని నిరుపేదనికి కుటుంబ పోషణ కొరకు 3 ఎకరాల భూమి పట్టాలు ఉచితంగా పంపిణి చేసిన విషయాన్నీ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల తరువాత ఇచ్చిన హామీలను అమలు పర్చి ప్రజలు కోరుకునే పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర నిరోద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం కావడం జరిగిందని తెలిపారు. గత పాలకులు విద్య, వైద్యాన్ని భ్రష్టు పట్టించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే ప్రతి పేద కుటుంబానికి చెందిన విద్యార్థికి ప్రవేటు కంటే దీటుగా విద్యావాలంటర్లను నియమించి గ్రామ స్థాయి బడులను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల యొక్క సహాకారం తో మెరుగైన వైద్య చిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, కాసుల బాలరాజ్, మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు (డి. యస్ ), మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు, రామ్ పటేల్ (శక్కర్గ ), మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కొండా గంగాధర్, రచ్చ కుషాల్, జావీద్ పటేల్, తైదల్వార్ రాజు, గోపాల్, సాయి కుమార్, మాధవ్ పటేల్ (ఖరాగ్ ), ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లక్షా 50 కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చారు

**ధరణిని అస్తవ్యస్తం చేశారు**
**7లక్షల కోట్ల అప్పును కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో పెట్టారు**
**ప్రభుత్వ సంస్థలను ఆదాని అంబానీలకు అప్పజెప్తున్నారు**
**సెక్యులరిజం ప్రజాస్వామ్యాన్ని కూల్చివేస్తున్నారు**
**ఒక్కసారి అవకాశం ఇవ్వండి!**
**ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి**

ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పిందని ఒక్క తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని ధరణి వ్యవస్థను అస్తవ్యస్తం చేసి పారేసిందని 1,50,000 కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టును కుప్పకూల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 150 రోజులు కూడా కాలేదని అంతలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమపై చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు పది సంవత్సరాలు పాలించిన వారు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత తమకే దక్కిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఆదాని అంబానీలకు అప్పజెప్పుతున్నారన్నారు. 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధర బిజెపి ప్రభుత్వంలో 1100 రూపాయలకు పెరిగిందన్నారు 65 రూపాయలు పెట్రోల్ ధర ఉండగా 110 రూపాయలకు పెంచారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతో ప్రమాదకరమైందని సెక్యులరిజం ప్రజాస్వామ్యం కూలిపోయే ప్రమాదం దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డి, సి బి ఐ సంస్థలను తమ జేబు సంస్థలుగా భావిస్తుందన్నారు. అత్యంత ప్రమాదకరమైన బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ కు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

రఘురామరెడ్డిని సత్కరించిన డాక్టర్ శ్రీదేవి గౌడ్...

సభానంతరం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని డాక్టర్ బొలికొండ శ్రీదేవి గౌడ్ శాలువాతో సత్కరించారు.



# కురుమ యాదవుల అభివృద్ధి కావాలంటే

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలి..**
**జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్**
**మేకల మల్లిబాబు యాదవ్, వైరా మార్కెట్**
**మాజీ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య**

ఖమ్మం/ వైరా మే 5 (అక్షరంన్యూస్)

కురుమ యాదవులకు తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలే నేటి వరకు అమలవుతున్నాయే తప్ప కురుమ యాదవులకు చేసింది ఏమీ లేదని, కురుమ యాదవుల సంక్షేమం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకే పూర్తి మద్దతు పలుకుతున్నామని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురా%శీ%రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, పిలుపునిచ్చారు.ఆదివారం వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య అధ్యక్షతన జరిగిన కురుమ యాదవుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు కురుమ యాదవులను గొర్రెల సంఘాలుగా గుర్తించింది, ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, ఎన్సీడీసీ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించింది, జీవో నెంబర్ 559,1016ద్వారా చెరువులో తట్టు ప్రాంతాలను,చెరువు శిఖం భూములను గొర్రెల మేత వరకు అటవీ ప్రాంతాలను అప్పగించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు కెసిఆర్ కురుమ యాదవులను అభివృద్ధి చేస్తానని, కల్ల బొల్లి మాటలతో ఆశ పెట్టి మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కి కంటి తుడుపుగా కొంతమంది కి దేవుని ప్రసాదం లాగా, అది కూడా అధికారులు,అధికార పార్టీ నాయకులు, దళారులతోకుమ్మక్కు అవడం జరిగిందని, పేరుకు లక్ష రూపాయలు కాని ఇచ్చింది ఎంత అని విమర్శించారు. ఇలాగే కుల వృత్తులను ప్రోత్సహిస్తానని, ప్రతి కులాన్ని మోసగించిన కేసీఆర్ కు సరైన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ పార్టీ వల్లనే బడుగు బలహీన వర్గాలు, దళితులు మైనారిటీల అభివృద్ధి సంక్షేమం జరుగుతుంద ని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని గెలిపించి మన సత్తా చూపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ల గంగారావు, జవ్వాజి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్ ఇమ్మడి రామారావు, తోటకూర గోపి వాడపల్లి రామారావు, జవాజి నాగరాజు చంగల పరశు రాం, నల్లగొర్ల భరత్, మూడుమంతుల గోపి, దొంత బోయిన కిషోర్ రాచబంటి రామకృష్ణ, రాచబంటి నాగరాజు వాకదాని బాబురావు, జవ్వాజి ఆంజనేయరావు జవాజ నరసింహారావు, రాచబంటి విశ్వనాథం కూరాకుల వెంకయ్య, గుమ్మ వెంకటేశ్వర్లు గుమ్మా నాగేశ్వరరావు, చిలక పిచ్చయ్య సంపసాల శ్రీను మేకల మధు తదితరులు పాల్గొన్నారు.



# వేరు వేరు ప్రాంతలలో కాంగ్రెస్ వరంగల్ లోకసభ అభ్యర్థి తో ప్రచారంలో పాల్గున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హన్మకొండ జిల్లా /గోకుల్ జంక్షన్ /అక్షరం న్యూస్ :

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాలు హనుమాన్ నగర్ జంక్షన్ వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్నర్ మీటింగ్లో వరంగల్ పశ్చిమ శాసన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పాల్గొన్నారు.

– కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మతతత్వం పెరిగిపోతుందని, సామాన్యులు జీవించే పరిస్థితి లేకుండా పోతుంది. నాయిని..

– పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి, కేంద్రంలో కాంగ్రెస్ ను అధికారంలో తీసుకురావాలి. కడియం కావ్య

..నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి అంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలి.బిజెపి కి తెలంగాణ అంటే గిట్టదు,బిజెపి గత పదేళ్ల లో తెలంగాణకు చేసింది ఏమి లేదన్నాడు.తెలంగాణ లో బీజేపీ ఎం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుంది అని ప్రశ్నించాడు.విభజన చట్టంలోలోని ఏ ఒక్క హామీని బీజేపీ ప్రభుత్వం నెరవేర్చిందా, భారత సమగ్ర అభివృద్ధికి బీజేపీ పాలనలో చెప్పుకో దగ్గ ఒక్క పని చేయలేదు అన్నాడు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు మోదీ కట్టబెడుతున్నారు.బీజేపీకి ఓటు వేసి బ్రతుకులను ఆగం చేసుకోవదాన్నాడు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలి,భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ వాతావరణాన్ని అందించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి, రాహుల్ గాంధీ గారు ప్రధాని కావాలి అన్నాడు.వరంగల్ త్రినగరంలో ఎమ్మెల్యేలము అంతా సమిష్టిగా మాస్టర్ ప్లాన్ అమలు చేసి హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి పెట్టారు,10ఏళ్లలో చేయలేని పనులు నాలుగు నెలల్లో చేస్తామని అన్నాడు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన గ్యారంటిలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నాడు. రాష్ట్రంలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో మెజారిటి సాధిస్తోందని పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గారి విజయమే లక్ష్యంగా వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మరియు డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశాడు. రానున్న కొద్ది రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని అన్నాడు. అనంతరం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ .బీజేపీ దేశంలో చేస్తున్న అరాచకాలను అరికట్టాలి, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో పాంచ్ న్యాయ్ తో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది.బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ఎలాంటి నాయకుడో మీ అందరికి తెలుసు,అయన భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ దందాలతో ఎంతో మంది పేద ప్రజల కన్నీటికి కారణమయ్యాడన్నాది.అలాంటి నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే ఎలాంటి పరిస్థితులు





వస్తాయో మీరే ఆలోచించండి,దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం,అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపింది.వరంగల్ నగర అభివృద్ధికి కృషి చేస్తాను. ఇచ్చిన 6గ్యారంటీలలో 5గ్యారంటీలను అమలు చేశాం ఎన్నికల కోడ్ అయిపోగానే 6వ గ్యారంటీ కూడా అమలు చేస్తామ్మంది.నేను రాజకీయాలకు కొత్త కావచ్చు, సేవాకార్యక్రమాల్లో నేను ఎప్పుడూ ముందే వున్నాను,సేవ అనే పదానికి అర్థం తెలియని వాళ్ళు రాజకీయాల ముసుగులో భూ కబ్జాలు, దోపిడీలు చేస్తున్నారు,వరంగల్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి గడిచిన 10ఏళ్లలో బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు గమనించాలని అన్నది.రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను సైతం అమలు చెయకుండా రాష్ట్రానికి మొండి చేయు చూపిన బీజేపీ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో ప్రజలు, మేధావులు, యువత ఆలోచించాలని ప్రశ్నించింది.మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలనీ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానాని హామీ ఇచ్చింది. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ కోరింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, గుంటి శ్రీనివాస్, సయ్యద్ విజయశ్రీ రజాలి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహజిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ పి, రామకృష్ణ, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, ఏ. నాగరాజు, సీనియర్ నాయకులు నల్ల సత్యనారాయణ నలుబోల సతీష్, డివిజన్ అద్యక్షులు బంక సతీష్ యాదవ్, కొండ నాగరాజు, తడక సుమన్, టి. సుధాకర్, పి. రవి కిరణ్. ఏ. పున్నం చందర్, బి శ్రీధర్ యాదవ్, జి. స్రవంతి, ఏ. శివాజీ, టి. మనోహర్, నల్ల సత్యనారాయణ, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచింది:మాజీ ఎమ్మెల్యే...చల్లా ధర్మారెడ్డి




హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూర్ మండలంలోని అగ్రంపాడ్,నాగయ్యపల్లి,అక్కంపేట ,లింగమడుగుపల్లి, పెద్దాపూర్,కామారం గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించాడు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపడం వల్లే ప్రజలు మోసపోయారని,బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయిందని,దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ రూపంలో ప్రజలకు దరిద్రం వచ్చిందని అన్నాడు.ఆరు గ్యారంటీలలో ఒక్కటి కూడా అమలు కాలేదని, 4000 పెన్షన్ రాలేదని, మహిళల వివాహాలకు తులం బంగారం ఇస్తామని ఇవ్వలేదని,కరెంటు కోతలు పెరిగాయని అన్నాడు.కేసిఆర్ ఉన్నప్పుడు ఈ బాధలు లేవని తెలిపాడు. మోసపోతే గోసపడతామని కేసిఆర్ ముందే హెచ్చరించారని, అయినా ప్రజలు వినకుండా మోస పోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గాలి మాటలు చెప్పి మోసగించే వారి మాటలు మరోసారి నమ్మవద్దన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా చేసిన బిఆర్ఎస్ కే మద్దతు తెలుపాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి,నాయకులు బొల్లోజు కుమారస్వామి,బొల్లెబోయిన రవియాదవ్,కాంతాల కేశవరెడ్డి,సావురే రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నిండు నూరేళ్లు సంతోషంగా , ఆయురారోగ్యాలతో ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేఎంసీ అధ్యక్షులు అంతారం నరేష్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బుర్ర మహేం దర్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి ప్రకాష్‌గౌడ్ ఎంతగానో కృషి చేస్తున్నారని, అలాంటి నాయకుడితో కలిసి పని చేయడం సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాస్‌రావు, అన్నంతరామ్, నరేష్, కే.పద్మా వతి పాపయ్య యాదవ్, శ్రీలత సురేష్‌గౌడ్, బీ.సాగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ : అత్తాపూర్ డివిజన్లో పార్లమెంట్ ఎన్నికల భాగంగా చేవెళ్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా అత్తాపూర్ పోచమ్మ బస్తి, ఓల్డ్ విలేజ్ పోచమ్మ టెంపుల్ బస్తి, హనుమాన్ నగర్, రతన్ నగర్, భరత్ నగర్ పలు బస్తిలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్ ఎస్, బీజేపీలు రాష్ట్రానికి చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి, ఎస్ మహేందర్, బీట్యాకరి హరి, బండారి రమేష్, మిద్దెల సురేష్ రెడ్డి, అంతిరెడ్డి, కృపేందర్ రెడ్డి, రాజు రెడ్డి, సత్తిరెడ్డి, మధు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పీఎం రజనీకాంత్ రెడ్డి, శివారెడ్డి, నరేష్, వనం వేణు రెడ్డి, రాజు, ఆనంద్, శివ శంకర్,ఎర్ర రవి, పి.ఎం.రెడ్డి, కావాలి శేఖర్, సంతోష్, మహేందర్ రెడ్డి, అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్‌బాబును సన్మానించిన గుడీబాగ్ సంస్థ ప్రతినిధులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ : గూడీ బాగ్ సంస్థ స్వచ్ఛమైన రేపటికి చెత్త నిర్వహణే కీలకమని భావిస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా నుండి ప్రముఖ పర్యావరణ మరియు సామాజిక వేత్త నరేందర్ బాబు అన్నారు. గచ్చిబౌలి లోని తెలంగాణ టెక్నాలజీ స్టార్ట్ హబ్‌లో వ్యర్థ పదార్థాల నిర్వాహణపై దృష్టి సారించిన వినూత్న స్టార్టప్ కంపెనీ గూడీబ్యాగ్ తరపున నరేందర్‌బాబును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి : కుమ్మరి మోహన్ కుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ :

తమ ఇంట్లోకి వస్తున్న డ్రైనేజీ నీటి సమస్యను అరికట్టాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో పాటు సానిటేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కిస్మత్పూర్ కు చెందిన కుమ్మరి మోహన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడిచేందుకు సైతం వీలు కాకుండా డ్రైనేజీ నీరంతా ఇంట్లోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీటితో పిల్లాపాపలతో ఉండలేక అస్వస్థతకు గురవుతున్నామని తమకు ఏమైనా జరిగితే అందుకు కార్పొరేషన్ కమిషనర్ బాధ్యత వహించాలని వెల్లడిస్తున్నాడు. వివరాల ప్రకారం కిస్మత్పూర్ లో 2005వ సంవత్సరంలో కుమ్మరి మోహన్ కుమార్ ఇంటిని నిర్మించుకున్నాడు. నాటి గ్రామ కార్యదర్శి ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ఇంటిని నిర్మించి కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. తన డ్రైనేజీ నీరు వెళ్లేందుకు అప్పటి పంచాయతీ ఆధ్వర్యంలో వేసిన డ్రైనేజీ పైప్ లైన్ లో కనెక్షన్ కలిపి మురుగునీరు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నాడు. ఈ ఇంటి పక్కనే 2014 సంవత్సరంలో రాజు గౌడ్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. నాడు వాస్తు పేరిట మురుగునీరు వెళ్లేందుకు కుమ్మరి మోహన్ కుమార్ కాంపౌండ్ వాల్ పక్కనే ఉన్న మోహన్ వేయించిన డ్రైనేజీ పైప్లైన్ గుండా మురుగునీరు వెళ్లేందుకు పైప్ ను వేశాడు. అనంతరం జి ప్లస్ ఫైవ్ నిర్మాణాన్ని చేపట్టి అద్దెకు ఇచ్చాడు ఈ నిర్మాణంలో పదిమంది కుటుంబాలు నివసిస్తున్నాయి.



వీరికి సంబంధించిన మురుగనీరంతా ఈ పైప్ లైన్ గుండా వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతుండడంతో గతంలో మున్సిపల్ సిబ్బంది రోడ్డు అవతల ఉన్న ప్రధాన డ్రైనేజ్ పైప్ లోకి ఇరువురికి ము రుగునీటి పైపులను కలుపుకునేందుకు అనుమతి ఇచ్చింది . ఇరువురు డ్రైనేజీ నీరు వెళ్లేందుకు పైప్లైన్లను వేసుకున్నారు. కాగా 10 రోజుల క్రితం రాజు గౌడ్ మ్యాన్ హెూల్ ను కూల్చివేసి వేసి మురుగునీరు వెళ్లకుండా చేశాడు. దీంతో మ్యాన్ హెూల్ కూల్చి వేయడంతో మురుగునీరంత కుమ్మరి మోహన్ కుమార్ ఇంట్లోకి చొచ్చుకుపోతోంది. ఈ విషయమై కుమ్మరి మోహన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాడు. కానీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు..ఈ విషయంలో ఉన్నతాధికారుల వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కుమ్మరి మోహన్ కుమార్ కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలి : పట్లోళ్ల రూపారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులు అందరు పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోలా రూపారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు హక్కు అనేది ఓ సామాజిక బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అందరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ఓటు హక్కును సక్రమంగా ప్రతి పౌరుడు వినియోగించుకున్నప్పుడే సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు.

# ఓటు హక్కును అందరూ సద్వినియోగించుకోవాలి : మక్త గణేష్‌సింగ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ : ఓటు హక్కు వజ్రాయుధం తో సమానం ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అని వట్టి నాగుల పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మక్త గణేష్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా అక్షరం విలేకరి తో మాట్లాడుతూ యువత ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో ఓటు వేసేందుకు యువత అంతగా ఆసక్తి చూపడం లేదన్నారు. కేవలం ఓటు వేసే రోజును ఓ సెలవు దినంగానే పరిగణిస్తున్నారన్నారు. అది ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆటంకమని వ్యాఖ్యానించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి ఓటు ఔన్నత్యాన్ని అందరికీ తెలియజేయాలన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా మద్దతు : కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 05/ అక్షరం న్యూస్ : ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని నార్సింగి మున్సిపాలిటీలో 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఆదివారం పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలంటూ ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశేషంగా ఆదరిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జల్లి వెంకటేష్, 17వ వార్డు యువ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి



కరీంనగర్, తిమ్మాపూర్ మే 05 (అక్షరం న్యూస్)

దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దేశంలో కాంగ్రెస్ వేవ్ కనిపిస్తుందని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి గ్రామాలలో కనిపిస్తుందని అన్నారు.పేదల జీవితాలలో వెలుగును నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.మరోసారి ప్రజలను మోసం చేసేందుకు. ముందుకొస్తున్న బీఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పారు.దేశంలో బిజెపి ప్రజాస్వామ్య వ్యవస్థలను విచ్ఛిన్నంచేసిందని ఆరోపించారు.13 న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

# గడ్డం వంశీని ఎంపీగా అధిక మెజార్టీతో గెలిపించండి ఎమ్మెల్యే విజయ రమణా రావు

ఓదెల/పెద్దపల్లి మే 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కనపర్తి పోత్కపల్లి గూడెం గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనపర్తి గ్రామంలో పెద్దమ్మ నగర్ కు బిటి రోడ్డు పనులు చేస్తానని గ్రామంలో వాడ వాడ సిసి రోడ్లు చేస్తామని గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం కొరకు సుమారు లక్ష 75 వేల రూపాయల మోటర్ కొనడం జరిగిందని ఉన్నారు అదేవిధంగా పోత్క పల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోత్క.పల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు బిటి రోడ్డు పనులు చేపడతామని గ్రామంలో మానేరు నుండి మంచినీటి సౌకర్యం కొరకు సుమారు 40 లక్షల పనులు ప్రారంభిస్తామని వారన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంతన్న సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పోత్కపల్లి సింగిల్ విండోచైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఎంపిటిసిలు రాగిడి రవీందర్ రెడ్డి తిప్పారపు శారద సంపత్ మాజీ వైస్ ఎంపీపీలు అంబాల కొమురయ్య పిట్టల రవికుమార్ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజన్న మాజీ ఎంపీటీసీ చొప్పరి సారమ్మ రాజయ్య బోడకుంట శంకర్ పడాల రాజు పుప్పాల శంకర్ కసిరెడ్డి మహేందర్ రెడ్డి గుంటి సదయ్య మచ్చ నర్సింగం జాగరి కిషోర్ జిల్లా ప్రచార కార్యదర్శి రెడ్డి రజనీకాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కంకణాల భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు రౌతు మనోజ్ క్రాంతి వీరు సింగిల్ విండో డైరెక్టర్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య డైరెక్టర్ లు బొంగొని శ్రీనివాస్ గౌడ్ కొట్టే దేవేందర్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వినోద్ కుమార్ కి మద్దతుగా 4 వ వార్డులో ప్రచారం

**ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుడు గొల్లపెల్లి శ్రావణ్**



చొప్పదండి /కరీంనగర్,మే 05( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ యొక్క కారు గుర్తుకు ఓటు వేసి వినోద్ కుమార్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు గొల్లపెల్లి శ్రావణ్ ప్రచారం చేశారు.



# ఎంఈవో కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఐఏఎస్ అధికారి

-ఎంఈవో బత్తుల భూమయ్య కుటుం బాన్ని పరామర్శించిన
-మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

చొప్పదండి /కరీంనగర్,మే05 (అక్షరం న్యూస్ )

వడదెబ్బతో మృతి చెందిన ఎంఈఓ బత్తుల భూమయ్య కుటుంబాన్ని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆదివారం రోజున పరామర్శించి, భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.

# రేవంత్ రెడ్డి గారు... సింగరేణి అవినీతిపై విచారణ ఎప్పుడు...??

- సింగరేణి మాజీ సీఎండి శ్రీధర్ అవినీతి లీలలు వాస్తవం కాదా...
- అరెస్టు ఖాయం అన్నారుగా ఏమైంది...
- బీఎస్పీ ఎంపీ అభ్యర్థి యెర్రా కామేష్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /మే 5/అక్షరం న్యూస్ :

బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని సింగరేణి అప్పటి సీఎండీ శ్రీధర్ చేసిన అవినీతి అక్రమాలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేసి బొక్కలో వేస్తామని అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ ఏమైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బీఎస్పీ ఎంపీ అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రశ్నించారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణిలో 2015 నుండి 2023 వరకు జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని,ఆనాటి సీఎండి శ్రీధర్ పై విచారణ జరిపించి చిప్పకూడు తినిపిస్తా అని ఎన్నికలకు ముందు రామగుండంలో విసిరిన సవాల్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. 2015లో జరిగిన క్లరికల్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్ పై సిఎల్పీ లీడర్ హోదాలో భట్టి విక్రమార్క 2016వ సంవత్సరం సెప్టెంబర్ 1న మీడియా సమావేశంలో, 2022 మే 19న తాడిచార్ల బొగ్గు స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది వాస్తవమా...? కా దా...? అని ప్రశ్నించారు. 2020 లో జరిగిన ఈఅండ్ ఎం పరీక్ష, 2022లో జరిగిన కర్లికల్ కుంభకోణంపై కూడా విచారణ జరిపించాలని అన్నారు. 2015 నుండి కేటాయించిన సీయస్ఆర్, డిఎంఎఫ్టీ నిధుల దారి మళ్లింపు పై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. త్రిసభ్య కమిటీ ఒప్పందం ప్రకారం 2/6/1959 కు అనుగుణంగా 2023 వరకు సింగరేణిలో సీఎండి నియామకం జరిగేది కానీ భట్టి విక్రమార్క కార్మిక మంత్రి అయ్యాక త్రిసభ్య ఒప్పందానికి వ్యతిరేకంగా అర్హత లేని బలరాం నాయక్ ను సీఅండ్ ఎండి గా పూర్తిస్థాయి అధికారిగా నియమించడం చట్ట వ్యతరేకమని, గతంలో 2012లో సీఅండ్ ఎండి ని భాద్యతల నుండి తొలగిస్తే అదనపు భాధ్యతలు ఎనర్జీ సెక్రటరీ నిర్వహించేవారు కానీ ఈసారి అందుకు విరుద్ధంగా బలరాం కు పూర్తి భాధ్యతలు అప్పగించారు. చైర్మన్, డైరెక్టర్ ఫైనాన్స్ ఒక్కరే కొనసాగడం వల్ల ప్రభుత్వ సంస్థలో ఆర్థిక అవకతవలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సింగరేణిలో జరిగిన, జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ, ధనుంజయ్, విన్ను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కారల్ మార్క్ 206 జయంతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /మే 5/ అక్షరం న్యూస్

కారల్ మార్క్స్ 206వ జయంతి వేడుకలు సిపిఐ జిల్లా కార్యాలయం నందు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే. సాబీర్ పాషా అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన బానిసత్వం గుట్టు విప్పి శ్రమ దోపిడీ నుంచి విముక్తి మార్గం చూపి, కొందరు వ్యక్తుల చేతిలో పెత్తనం కాకూడదని అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నారు. కులమత విద్వేషాలకు కాలం చెల్లిందని చాటిన మహనీయుడు కారల్ మార్క్ సిద్ధాంతం మార్గదర్శమని సోషలిస్టు సమాజమే శ్రేయస్కరమని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వారితోపాటు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాయకులు శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామి, మల్లికార్జున్, రమణమూర్తి, గట్టయ్య, ఉమయాన్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, మహిళా నాయకురాలు రత్నకుమారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారులి

## ఓరుగల్లు గడ్డపై భారీ మెజార్టీతో కావ్య గెలుపు ఖాయం

### ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు





జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మే 5: కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యనుభారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ఖిలశాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ డి, అంజిరెడ్డి పిలుపునిచ్చారు, ఆదివారంమండలంలోని ఖిలా షాపురం గ్రామంలో స్టేషన్ ఘనాపూర్ నియోజవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ అనే నినాదంతో ప్రచారం చేసి, మహిళలతో గడపగడపకు బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని, అభ్యర్థించారు. డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కొరారుకార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె రమేష్, రాజ్ కుమార్ తో పాటు మహిళలు పాల్గొన్నారు

## వడ దెబ్బతో మృతి చెందిన ఎంఈవో కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**ఎంఈవో బత్తుల భూమయ్య కుటుంబాన్ని పరామర్శించిన**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

చొప్పదండి కరీంనగర్ మే05 అక్షరం న్యూస్ .. వడదెబ్బతో మృతి చెందిన ఎంఈఓ బత్తుల భూమయ్య కుటుంబాన్ని ఆదివారం రోజున మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించినారు.

# పసిపాప ప్రాణం కాపాడిన లారీ డ్రైవర్, పసి ప్రాణాన్ని నిలపెట్టి వైద్యం, వైద్య ఖర్చులకు వెనుకాడని దామెర ఎస్సై అశోక్





- **ఆడపిల్ల పుట్టిందని బ్రతికుండగానే మట్టిలో పూడ్చేశారు.**
- **పూడ్చిపెట్టిన పాప కదలికలను గమనించిన లారీ డ్రైవర్.**
- **పూడ్చిపెట్టిన పసిపాపను వెలికి తీసిన ఉపాధి హామీ కూలీలు.**
- **సకాలంలో వైద్య సేవలు అందించి ప్రాణలు నిలబెట్టిన సబ్ ఇన్స్పెక్టర్.**

హన్మకొండ జిల్లా (క్రైమ్ )దామెర మండలం /అక్షరం న్యూస్ :హన్మకొండ జిల్లాలో అప్పుడే పుట్టిన ఆడశిశువును ప్రాణాలతో గుర్తుతెలియని వ్యక్తులు వ్యక్తులు పాతిపెట్టి వెళ్ళిపోయారు.దామెర మండలంలోని ఊరుగొండ శివారులో రోడ్డుపక్కన ఆగిన ఓ లారీ డ్రైవర్ భూమిలో కదలికలు గుర్తించాడు.వెంటనే మట్టి తీసి చూడగా పసికందు కనిపించింది. వెంటనే లారీ డ్రైవర్ పక్కనే ఉన్న ఉపాధి హామీ కూలీలను పిలవగా అందరూ కలిసి పాపను మట్టిలోనుండి బయటకు తీశారు. సకాలంలో అక్కడకు చేరుకున్న ఎస్సై పసికందును ఎంజీఎం కు తరలించారు.అర్థగంటకు పైగా మట్టిలో పాతిపెట్టిన పాప ప్రాణాలతో ఉండడంతో అ ం ద ˊ ం ˊ ా అవాక్కయ్యారు.ప్రస్తుతం పాప ఆరోగ్య పరిస్తితి నిలకడగా ఉందని ఎ ె ద ˊ ు ్య ల ు చెప్పారు.దామేర ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకొని నిన్న ఉదయం

శనివారం దామెర మండలం ఊరుగొండ వద్ద లభ్యమైన గుర్తు తెలియని ఆడ శిశువు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, ఎస్సై శ్రీ అశోక్ ఆడ శిశువు ను ఎంజీఎం ఆసుపత్రిలో పరామర్శించి, పాప ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నాడు. పాప వైద్యానికి ఎంత ఖర్చు అయినా తాను భరిస్తానని అన్నాడు. పాప ఆరోగ్యం ఎప్పటికప్పుడు చూసుకోవాలని వైద్యులకు సూచించారు. పాప ఏడుపు కు ఎస్సై భావోద్వేగానికి లోనయ్యారు.పాప ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని ఎస్సై పేర్కొన్నారు.

**విజ్ఞప్తి**

పాప తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నా వెంటనే పాప దగ్గరికి రావాలని ఎస్సై శ్రీ అశోక్ విజ్ఞప్తి చేశారు. తల్లి దండ్రులు ఇలా చేయడం సరికాదన్నారు. తల్లిదండ్రులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తీర్చడానికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇస్తున్నానని ఎస్సై అశోక్ తెలిపాడు. కేసు దర్యాప్తు ముమ్మరంచేసి ఆడ శిశువు ను విడిచి పెట్టి పోయిన ఘటనలో అంగన్వాడీ టీచర్ విజయ ఫిర్యాదుతో శనివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కేసు దర్యాప్తును వేగవంతం చేశామని, సీ సీ కెమెరా ల ద్వారా దర్యాప్తు చేస్తున్నామని అన్నాడు.పాప కు సంబంధించిన తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు కానీ, ఈ ఘటన కు బంధించిన వివరాలు 88971574038712685228 ఎస్సై8712685020 పోలీస్ స్టేషన్ నంబర్లకు తెలియజేయాలని కోరారు.

# "జైశ్రీరామ్" అంటే కడుపు నిండదు అంటున్న కేటీఆర్




- **అల్లావు అక్బర్, జీసస్ అంటే కడుపు నిండదని అంటూ ప్రచారంలో పాల్గొనాలి**
- **హిందువులను చులకనగా చూస్తూ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నా కేటీఆర్**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 5 (అక్షరం న్యూస్): వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మొన్న ఎమ్మెల్యే కేటీఆర్ సిరిసిల్లలో ప్రచారం చేస్తూ బిజెపికి ఓటు వేయవద్దని జైశ్రీరామ్ అంటే కడుపు నిండుతదా అంటూ హిందువులను చులకనగా చూస్తూ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నాడని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిని గోపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ కు తారక రామారావు అని పేరు వారి తల్లిదండ్రులు పెట్టారని ఆ పేరులోనే రాముడు ఉన్నాడని గుర్తు చేశారు. జైశ్రీరామ్ అంటే కడుపుకు అన్నం పెడతాదా అంటూ హిందువులను మనోభావాలు దెబ్బతీస్తూ చులకనగా చూస్తు ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో తిరిగె హిందువులకు తెలియజేస్తున్నాను మీకేటి రామారావు జైశ్రీరామ్ అంటే కడుపు నిండదని అంటున్నాడు కదా రేపు ప్రచారంలో మీ కేటి రామారావును అల్లావు అక్బర్ అంటే కడుపు నిండదని, జీసస్ అంటే కడుపు నిండదని ప్రచారం చేయమని కేటీఆర్ కు చెప్పాలని అన్నారు. కేటీ రామారావు నికాస్ హిందూ అయితే ఈ రెండు పదాలు చెప్పి ప్రచారంలో పాల్గొనాలని హితవు పలికారు. గత పది సంవత్సరముల నుండి బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని ఆరోపిస్తున్నావు కదా మీ ప్రభుత్వం కూడా 9 సంవత్సరముల నుండి పెట్రోల్ డీజిల్ పై పది రూపాయలు పెంచావు కదా దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. నువ్వు ఒక నాస్తికునివి వినోద్ కుమార్ ఒక నాస్తికుడని హిందువులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. దేవాదాయ భూములను మీ నాయకులు కబ్జా చేశారని ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. పాత కూరగాయల మార్కెట్లో వ్యాపారులను బలవంతంగా కాళీ చేయించే ప్రయత్నం చేస్తే బిజెపి అడ్డుకున్నదని వారిని ఓటు అడిగే హక్కు లేదని ఈ సందర్భంగా అన్నారు. మోడీని బండి సంజయ్ ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిని గోపి, దోమల శ్రీకాంత్, వట్నాల శేఖర్, పల్లికొండ నర్సయ్య, సుక్కి శ్రీనివాస్, లేగల బాగాయ్య, పట్టం మల్లేష్, పిల్లి రాజు, వెనుశాల అభినయ్, బుప్ప మహేందర్, వెలిశాల అజయ్, వడ్నాల రాము, వడ్నాల మధు, సిద్ధి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- **ముస్లిం లు ఎవరికీ భయపడవద్దు...**
- **స్వాతంత్ర్యం తెచ్చింది , తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్...**
- **రాష్ట్ర మైనార్టీ నాయకులు, డి సి సి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు నయీమ్ ఖురేషి ...**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ మే 5 /అక్షరం న్యూస్ :

తాతల కాలం నుండి కాంగ్రెస్లోనే ఉన్నామని కాంగ్రెస్ లోనే ఉంటామని కొందరు నాయకులు పొద్దున్న ఒక పార్టీ సాయంత్రం ఒక పార్టీలో ఉంటున్నారని రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి, మెహమూద్ ఖాన్ లు ఆదివారం ఉర్దూ ఘర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్, తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ అని నాయకులు గుర్తు చేశారు. ముస్లిం లు ఎవరికీ భయపడరాన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ముస్లింలు కీలక పాత్ర పోషించారని అన్నారు. మనమందరం ఒక తాటి మీదకు వచ్చి భారీ మెజారిటీతో ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డిని గెలిపించి పార్లమెంటు కు పంపించాలన్నారు. ఈ సమావేశం లో అశ్వరావుపేట నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు సమావేశమయ్యారు. ముస్లిం సబ్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే కరీం పాషా జిల్లా వైస్ ప్రెసిడెంట్, ఎండి కమార్ టౌన్ జనరల్ సెక్రెటరీ, ఎస్కే జానీ పాషా టౌన్ ప్రెసిడెంట్, ఎస్కే అహ్మద్ టౌన్ సెక్రెటరీ, నయీమ్ యూత్ టౌన్ ప్రెసిడెంట్, ఉద్యమకారుడు సయ్యద్ రషీద్, అక్బర్, అస్లాం , జావేద్, ఎస్ కే యాకూబ్, ఎస్ కే వజీర్, షబ్బీర్, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

## కారు . ద్విచక్రవాహనం డీ యువకుడు మృతి



నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/మే 5 (అక్షరం న్యూస్) మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి సమీపంలో ఆదివారం కారు. ద్విచక్రవాహనం డీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది . ఎస్ ఐ బి నరేష్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల సమయంలో పెద్దూరు గ్రామానికి చెందిన కోళ్ళ నగేష్ తండ్రి వెంకటస్వామి వయస్సు 30 సంవత్సరాలు అను అతడు తన యొక్క టివి ఎస్ ఎక్స్ ఎల్ పై తెలకపల్లి కి వెళ్తుండగా గౌరెడ్డిపల్లి శివారులోని శంకర్ గౌడ్ వ్యవసాయ పొలం దగ్గర ఎదురుగా వస్తున్న %ూా 28 దీఖ% 8367 కారు యొక్క డ్రైవర్ నిర్లక్ష్యంగా తన కారును నడిపి నగేష్ కు డి కొట్టగా తీవ్రమై రక్త గాయాలు కావడంతో బాధితుని వెంటనే చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా నగేష్ మృతి చెందారు మృతుని చిన్నాన్న బిచ్చన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు ఇది ఉండగా గౌరెడ్డిపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం పెద్ద పల్లి గ్రామానికి చెందిన బాలస్వామి తెల్కపల్లి నుండి పెద్ద పల్లి కి తన టివిఎస్ ఎక్స్ ఎల్ పై వెళ్తుండగా లింగాల మండలం వల్లభాపూర్ గ్రామానికి చెందిన అఖిల్ ద్విచక్రవాహనం పై తెల్కపల్లి వెళ్తు బాలస్వామి కి ఢీకొట్టడంతో బాలస్వామి తీవ్రంగా గాయపడ్డాడు దాంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు మృతుని సోదరుని కుమారుడు మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వరుని గెలిపించాలని ప్రచారం**



పెద్దపల్లి రూరల్ మే 5 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం అప్పన్న పేట,బొంపల్లి, తుర్కల మద్దికుంట గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి భారీ మెజారిటీ తో గెలిపించే ధ్యేయంగా పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలు ఇప్పటి వరకు ఏది కూడా నెరవేర్చలేదని అలాగే రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ కు ఓటు వెయ్యొద్దని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇప్పటికీ ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారికి మళ్ళీ ఒకసారి గుర్తుచేసి చెప్పాలని కార్యకర్తలకు కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య,సలెంద్ర రాములు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఇంద్రజాలికుడు మేజిక్ రాజాకు మంత్రపురిలో సన్మానం



జ్యోతి నగర్ మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆదివారం మంథనిలోని శ్రీ జానకిరామ కళ్యాణ వేదికలో నిర్వహించిన సంస్థ 4వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయస్థాయి విశిష్ట ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో స్థానిక ప్రముఖ కళాకారుడు మేజిక్ రాజాను ఘనంగా సన్మానించారు. కళా, సాహితీ రంగాలలో కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, ఇంద్రజాల, మిమిక్రీ కళాకారుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నందుకుగాను సంస్థ నిర్వాహకులు దూడపాక శ్రీధర్, ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, ఇతర అతిధులతో కలిసి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పురం మంగ, పిట్టల రవిబాబు, వేణుగోపాల్ రావు, శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమౌళి గౌడ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను ముఖ్యమంత్రికి వివరించిన అర్చకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 05 అక్షరం న్యూస్:

అర్చకుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన సముద్రాల పార్థసారధి తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులు వారికి వేద ఆశీర్వచనం చేసారు. అర్చకుల సమస్యల గురించి, బ్రాహ్మణ కార్పోరేషన్ పథకాల గురించి మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో కలిసిన నాయకులు ప్రభుత్వానికి వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారి నిర్ణయాన్ని స్వీకరించిన రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సమస్యలపై ప్రభుత్వపరంగా సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘునందన్, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, ప్రధాన కార్యదర్శి గాయత్రి కులకర్ణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సముద్రాల మాధవి, భాస్కరమూర్తి, విష్ణుదాస్, వంశీ, ప్రవీణ్ తదీతరులు పాల్గొన్నారు.

# కాకా కుటుంబంతోనే పెద్దపల్లి గ్రామాల్లో అభివృద్ధి



పెద్దపల్లి రూరల్ మే 5 అక్షరం న్యూస్

కాకా కుటుంబంతోనే పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అభివృద్ధి జరిగిందని, రానున్నకాలంలో కాకా మనుమడు గడ్డం వంశీకృష్ణ తోనే మళ్లీ నియోజకవర్గం డెవలప్ అవుతుందని పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లీడర్ దోమ్మటి తిరుపతి ఆదివారం తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు డాక్టర్ వివేక్ వెంకట స్వామి హయాంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. మా గ్రామంలో విశాకట్రస్ట్ ద్వారా బోర్వెల్స్ ఏర్పాటు చేయించారని, మా గ్రామ ప్రజలు అడగంగానే విద్యుత్ సబ్స్టేషన్కు స్థలదాతకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారని, ఉయ్యాలమర్రి బ్రిడ్జి నిర్మాణం, రైతులకు ఎంతో మేలు జరిగిందని, స్కూల్ విద్యార్థులకు బెంచీలు, ఇతర వస్తువులను అందజేసిన ఘనత వివేక్ వెం కటస్వామి కుటుంబానిదని పేర్కొన్నారు. ఫోన్ చేయంగనే స్పందించే వ్యక్తి... అలాంటి కుటుంబం నుంచి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ కృష్ణను గెలిపించేందుకు గ్రామ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వంశీకృష్ణ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు.

# జిల్లాలను ఎత్తివేస్తే తెలంగాణ రాష్ట్రం "రావణ" కాష్టంగా మారుతుంది



- **ఎత్తివేస్తాం అనే మాటను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలి**
- **లేకుంటే కాంగ్రెస్ నాయకులను జిల్లాలో కాలు పెట్టనీయం**
- **ప్రజల ఆకాంక్షమేరకే కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి**
- **రాజన్న సిరిసిల్ల జిల్లా పరిరక్షణ పోరాట ఐక్యవేదిక**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 5 (అక్షరం న్యూస్): గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు పది జిల్లాల నుండి 33 కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను ఎత్తివేస్తాం అనే ఆలోచన మానుకోవాలని లేకుంటే తెలంగాణ రాష్ట్రం రావణ కాష్టముగా మారుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిరక్షణ పోరాట ఐక్యవేదిక జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పాటు కొరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు నాయకులు 14 నెలలు ఉద్యమించి పోరాటం చేశారని సిరిసిల్ల ప్రజలు అంటేనే ఉద్యమాల పోరాటాల గడ్డ అని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వచ్చి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా జిల్లా ఉద్యమానికి సంఘీభావం తెలిపే మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు ప్రజల ఆకాంక్షమెరకే కొత్త జిల్లాలు ఏర్పడ్డాయని రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రకటించిన తర్వాత మరో మూడు జిల్లాలను సెంటిమెంట్ కొరకు 33 జిల్లాలను ఏర్పాటు చేసిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను తొలగిస్తే మాత్రం తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు రావణ కాష్టంగా మారుస్తారని జిల్లాలో కాంగ్రెస్ నాయకులను తిరగనియ్యారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలను ఎత్తివేయడం అనే మాటను ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిరక్షణ జేఏసీ నాయకులు ఆవునూరి రమకాంతరావు, బుస్సా వేణు, బొల్లి రామ్మోహన్, ఎండి సత్తార్, కంసాల మల్లేశం, గడ్డం లత భాస్కర్, వీరవేణి మల్లేశం యాదవ్, దార్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ భాడితునికి హెల్పింగ్ హ్యాండ్స్ సాయం

**ఎస్ఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేత.**



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే5/ అక్షరం న్యూస్:

మండల కేంద్రానికి చెందిన తోటపల్లి భూమయ్య క్యాన్సర్ తో బాధపడుతుండగా ఇటీవలి కాలంలో జరిగిన శస్త్ర చికిత్సలో తన నాలుకను వైద్యులు పూర్తిగా తొలగించారు. వైద్యం కోసం 2 లక్షల వరకు ఖర్చు అవుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన వారు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం కోరగా భూమయ్య వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ వారు ప్లీజ్ హెల్ప్ సేవ్ లైఫ్ అంటూ అందరి సహాయాన్ని కోరారు. దాతల సహకారంతో 1,06,800 రూపాయలను కమన్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భూమయ్య కుటుంబానికి అందజేశారు. ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని వారికి ఎలాంటి సహకారం కావాలన్న అందిస్తామని అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ మాట్లాడుతూ ఇందుకు సహకరించిన ప్రతీ హెల్పింగ్ హ్యాండ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే దాతలు ఎవరైనా ముందుకు వచ్చి భూమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెడగోని విజయ్, మల్యాల విజయ్, సయ్యద్ జాకీర్, సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్, ఐలి వెంకటేశం, రెడ్డి చైతన్య, ఇనగంటి రోహిత్ రావు, మల్యాల రమేష్, చెన్నూరి అభిలాష్, బుర్ర శ్రీనివాస్, కలువల రాకేష్, బొంగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోటి 75 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 64 లక్షలకు పైగా విడుదల

పెద్దపల్లి ప్రతినిధి, మే -05 అక్షరం న్యూస్

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 75 లక్షల 38 వేల 772 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 64 లక్షల 58 వేల 232 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

లిరామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 30 లక్షల 65 వేల 230 రూపాయలు, 74 లక్షల 89 వేల 137 రూపాయల విలువ చేసే 1042.19 గ్రాముల బంగారం, 6 లక్షల 13 వేల 554 రూపాయల విలువ చేసే 6730 గ్రాముల వెండి జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 24 లక్షల 20 వేల 190 రూపాయలు విడుదల చేశామని, .లిమంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 6 లక్షల 81 వేల 830 రూపాయలు విడుదల చేశామని అన్నారు .

పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 85 వేల 500, లిధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 32 లక్షల 98 వేల 210 రూపాయలు, లిచెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 11 లక్షల 7వేల 950 రూపాయలు, లిబెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 55 లక్షల 88 వేల 222 , లిమంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు.

సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 10 లక్షల 80 వేల 540 రూపాయలు, 74 లక్షల 89 వేల 137 రూపాయల విలువ చేసే 1042.19 గ్రాముల బంగారం, 6 లక్షల 13 వేల 554 రూపాయల విలువ చేసే 6730 గ్రాముల వెండి ఆభరణాలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ ):** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగాముస్తాబాద్ పట్టణంలో మండల ఇంచార్జ్ గజ్జల రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్తూ ఓటర్లను చైతన్యవంతులు చేస్తూ వెలిచాల రాజేందర్ రావు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు చేతి గుర్తుపైఓటేసికాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పాంచ్ న్యాయ పథకాలను అమలు చేసుకోవాలని కోరారు బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇందిరమ్మ రాజ్యం సాధింప చేయాలని ప్రతి ఓటరు కలిసి బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి ఉచిడి బాల్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ రంజాన్ నరేష్ ,ఎన్ ఎస్ యు ఐ మిరుదొడ్డి భాను ,బీసీ సెల్ షీల ప్రశాంత్, గుండం అభిలాష్, ఆగుల్ల రాజేశం ,దీటి నర్సింలు, మండల కోఆప్షన్ షాదుల్ పాప, బండి శ్రీకాంత్ ,ఆరుట్ల తిరుపతి, ప్రతాపరెడ్డి ,ముక్క నరసయ్య, కొండయ్య ,తలారి నర్సింలు, నల్ల బుచ్చయ్య, మహేష్, బాలెళ్ళు, రాజయ్య, నాంపల్లి ,తదితరులు పాల్గొన్నారు.

## అ'పూర్వ'ం.. ఆత్మీయం..

**- రెండు దశాబ్దాల తర్వాత కలిసిన 2004%-%05 బ్యాచ్ విద్యార్థులు**
**- మంచిర్యాల జిల్లా కేంద్రంలో వేడుక**
**- జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆడి పాడిన పూర్వ విద్యార్థులు**




**మంచిర్యాల ప్రతినిధి మే 4 అక్షరం న్యూస్:** వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసి ఒకే పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం విడిపోయారు. వివిధ ఉద్యోగాలు, వృత్తులు, హెూదాల్లో స్థిరపడ్డారు. 20 ఏళ్ల తర్వాత అంతా ఒకే వేదికపైకి చేరుకున్నారు. అపూర్వ వేడుకను ఆత్మీయంగా జరుపుకున్నారు. చిన్న జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సందడి చేశారు. మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఆదివారం ఇందుకు వేదికైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ కారణాలతో మృతిచెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మశాంతికి మౌనం పాటించారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పి తమ ఉన్నతికి కారణమైన గురువులను సన్మానించుకున్నారు .ఆత్మీయ పలకరింపులు అలింగణాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన కార్తీక్, రత్నాకర్, స్వప్న, దివ్య, అలేఖ్య, పావని, మల్లేష్, నరేష్, శ్రీనివాస్ లను తోటి స్నేహితులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి కుమార్, భానేష్, మల్లిక్, రవీందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఎంసెట్ నమూనా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**- నోడల్ అధికారి సులోచన రాణి**
**- విజయవంతమైన లిటిల్ ఫ్లవర్స్ ఎంసెట్ మోడల్ పరీక్ష**





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 5/ అక్షరం న్యూస్ :** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు అవకాశం ఉన్న మేరకు నమూనా పరీక్షలలో పాల్గొని ప్రావీణ్యం పెంచుకోవాలని నోడల్ అధికారి సులోచన రాణి కోరారు. ఆదివారం నాడు భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ మోడల్ పరీక్ష పత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సులోచన రాణి మాట్లాడుతూ ఎంసెట్ పరీక్ష కోసం సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ నమూనా పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పరీక్షల సమయాలలో విద్యార్థులు భయాన్ని వీడి ఏకాగ్రతతో పరీక్షలలో పాల్గొంటే మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు అధ్యాపకులు బషీర్ పాల్గొనగా ఈ నమూనా పరీక్షలో సుమారు 90 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు పై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల దాడి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 5/ అక్షరం న్యూస్ :** పట్టణంలోని పాత మార్కెట్ ఏరియాలోని బెల్ట్ షాప్ పై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం ఒక్కసారిగా దాడి చేశారు. దీంతో షాప్ లో ఉన్న మద్యం సీసాలను పట్టుకున్నారు. విషయాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించి పట్టుబడిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేయడం చట్టరీత్యా నేరమని అధికారులు వెల్లడించారు.

# కారల్ మార్క్స్ స్ఫూర్తితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం

**- మచ్చ వెంకటేశ్వర్లు సిపిఐఎం నియోజవర్గ కన్వీనర్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 5/ అక్షరం న్యూస్ :** పట్టణంలోని కామ్రేడ్ చందర్రావు భవన్ నందు కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంతకాలం మార్క్స్ సిద్ధాంతం కొనసాగుతుందని సమాజం అభివృద్ధి కావాలన్నా సమ సమాజం నిర్మించాలన్న మార్క్స్ చెప్పిన దోపిడీ వర్గం నశించే వరకు ఇది సాధ్యం కాదని ఈ ప్రపంచంలో ఉన్న ప్రజలందరూ సమానంగా జీవితాన్ని కొనసాగించినప్పుడే సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి అవుతుందని చాలామంది భ్రమిస్తున్నట్టు కమ్యూనిజానికి గ డ్డు రోజులు వచ్చాయని కమ్యూనిస్టుల పని అయిపోయిందని చెబుతున్న వారందరూ ఏదో ఒక రోజు అదే కమ్యూనిజం ప్రపంచానికి దిక్సూచిగా నిలుస్తుందని చరిత్రలో మార్పు అనివార్యమని ఆ మార్పును కోరుకునేదే కారల్ మార్క్స్ సిద్ధాంతం అని కావున ప్రజలు సమాజం అందరూ అర్థం చేసుకుని మార్క్స్ బోధించినటువంటి విధానాలను కొనసాగించే దానికి అందరం కంకణ బద్ధులై ఉండాలని అన్నారు ఈ సమాజంలో రాను రాను సంపదంత కొద్ది మంది చేతుల్లోనే పోగవుతుందని ఆ పోగైన సంపద ప్రపంచంలోని దేశంలోని ప్రజలందరికీ సమానంగా పంచబడినప్పుడు మాత్రమే ఈ సమాజం సమ సమాజంగా కొనసాగుతుందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి



పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు వై వెంకట రామారావు పి సంతోష్ లీలావతి పట్టణ నాయకులు భూపేందర్ ఎంవి ఎస్ నారాయణ మురళీ ప్రసాద్ కొరసా రవి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించడమే సిపిఎం లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 5/ అక్షరం న్యూస్ :** మే 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని సిపిఎం బలపరుస్తుందని, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యదర్శి వర్గ సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి భారతదేశాన్ని కులాలు, మతాల పేరుతో విభజించాలని చూస్తుందని, రామరాజ్యం పేరుతో రామున్ని సైతం రాజకీయాల్లోకి లాగి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని విమర్శించారు. పార్లమెంటు లో 400 సీట్లలో గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే కేంద్ర మంత్రులు చెప్పడాన్ని ప్రధానమంత్రి ఏ రకంగా సమర్థించుకుంటారని అన్నారు. రాజ్యాంగం మారిస్తే రిజర్వేషన్లకు ముప్పు వస్తుందని, పౌర హక్కులు, ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం దెబ్బతింటుందని అన్నారు. ప్రజాస్వామికవాదులు రాజకీయాలకతీతంగా ఇటువంటి తిరోగమన విధానాలను వ్యతిరేకించాలని కోరారు. బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత 150 ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచిందని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదని, కొత్త ఫ్యాక్టరీలని తెరవలేదని, ఉన్న ఫ్యాక్టరీలని పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుద్యోగం, పేదరికం పెంచడంలో బిజెపి ముందంజలో ఉందని అన్నారు.

బిజెపి కి అభివృద్ధి కంటే రాజకీయాలే ముఖ్యమని బిజెపి భావిస్తుందని అన్నారు. బిజెపి మత రాజకీయాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని




కోరారు. భారత రాజ్యాంగ ఉనికికే ప్రమాదం వచ్చే అవకాశాలను ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బిజెపి మతోన్మాద రాజకీయాలను వెనక్కు కొట్టాలని పిలుపునిచ్చారు. ఇండియా బ్లాకు పిలుపులో భాగంగానే సిపిఎం మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఉన్న బలరాం నాయక్ నీ సిపిఎం బలపరుస్తుందని అన్నారు. అన్ని విధాలుగా సిపిఎం అభిమానులు, ప్రజలు, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు,వై వెంకట రామారావు, పి సంతోష్ ఎన్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ ) భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ అన్నకు మద్దతుగా గోపాల్ పల్లి,చిప్పలపల్లి గ్రామంలో గడపగడపకు ప్రచారం చేసి బిజెపిని మళ్లీ మూడోసారి అధికారంలోకి తేవాలని అభివృద్ధిని కొనసాగించాలని కోరారు ఈ సందర్భంగా ప్రజల నుంచి బిజెపికి అనూహ్య స్పందన వచ్చింది ఎన్నికలలో బిజెపికి 400 సీట్లు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కథ ముగిసిందని గ్రామాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ వైపు ఉన్నారని,ప్రజల నుండి అద్భుతంగా స్పందన వస్తుందన్నారు.మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చూడాలని గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎంపీ బండి సంజయ్ కుమార్ వేలకోట్ల అభివృద్ధి పనులు చేపట్టారాని , ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచన చేసే గొప్ప నాయకుడు బండి సంజయ్ కుమార్ అన్నారు.జరగబోయే ఎన్నికల్లో ధర్మ రక్షకుడు, కార్యసాధకుడు బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ , జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోర్ణ



క్రాంతి, బాద నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వారి వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిగురు వెంకన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలు మహేశ్వరి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ నాయక్, పి ఎస్ ఎస్ డైరెక్టర్ గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మెంగని మహేందర్, ఎదునూరు గోపి, నామాపూర్ ఉపసర్పంచ్ తిరుపతి, జిల్లాల మల్లేశం, మీస శంకర్, సత్తయ్య, కదిరి తిరుపతి, కళ్యాణ్ ,సుద్దాల స్వామి, ఓరగంటి సత్యం, , వురాడి రాజు,బుర్ర శీను, స్వామి, మీస శీను, అజయ్, బాబు, ఎల్లం,, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# వినూత్న రీతిలో బలరాం నాయక్ గెలుపు కోసం ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 5/ అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మాజీ కేంద్ర మంత్రివర్యులు మరియు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ పోరిక బలరాము నాయక్ ని గెలుపుకై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచల ప్రాంత అభివృద్ధికి గతంలో ఎంతో కృషి చేసినటువంటి పోరిక బలరాం నాయక్ కి ఒక అవకాశం కల్పించాలని అతని ద్వారానే అభివృద్ధికి బాటలు వేయబడతాయని అన్నారు,

గత పార్లమెంట్ ఎలక్షన్లలో రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ గెలిచిన చెప్పుకోవడానికి అభివృద్ధి పథకాలు ఏమీ లేవని అన్నారు,

2009 మహబూబాద్ ఎంపీగా గెలిచి 2012 %శీ% 2014 వరకు కేంద్ర మంత్రిగా చేశారు, ఆ సమయంలోనే వెంకటాపురం దగ్గర పూసూరు బ్రిడ్జి గాని భద్రాచలం రెండో బ్రిడ్జి గాని మంజూరు తేవడం జరిగిందని అన్నారు ,అలాగే భద్రాచలం నుంచి చంద్రుపట్ల వరకు 2000 కోట్ల రూపాయలతో కేంద్రం నిధులతో రోడ్లు వేపించడం జరిగిందని అలాగే సుజనా సుఫలం వాటర్ స్కీములు బోర్లు రోడ్లు, సిసి రోడ్లు అలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఆయన చేశారని , ప్రతి నియోజకవర్గంలో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు . నా సోదర సామానులు తాండ్ర నరసింహారావు రేపు పార్టీలో చేరబోతున్నారు,ఈ సందర్భంగా తాండ్ర నరసింహారావు మాట్లాడుతూ గత పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన పోరిక బలరాం



నాయక్ కేంద్ర నాయకత్వంతో పాటు, మరియు మహబూబాబాద్ ఓటర్లలో మంచి నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈరోజు ప్రచారంలో భాగంగా ట్రైబల్ సొసైటీ నాయకులు హనీఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలీ పాషా గారు టౌన్ ఎస్సీ సెల్ రాసమల్ల రాము అన్నెం రామ్ రెడ్డి తదితర నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు..

# మోడీ సభను విజయవంతం చేయండి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ ):** వేములవాడ పట్టణంలో మే 8న జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల బహిరంగ సభ ను విజయవంతము చేయాలనీ ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ అన్నారు. సభ కోసం సమావేశం ఏర్పటు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా తుళ్ళ వీరేంధర్ గౌడ్ హాజరయ్యారు.సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు గురించి తెలియచేసారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు,మండల అధ్యక్షులు మేరుగు అంజాగౌడ్,ఉపాధ్యక్షుడు గూడ బాలరెడ్డి ఫ్యాక్స్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్,శ్రీనివాసరావు,మీసా శ్రీను,పాల్గొన్నారు,



# బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు ఖాయం

**- బిఆర్ఎస్ నేతల ఇంటింటా ప్రచారం**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర0న్యూస్ ) మే 5 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ఆరు హామీలు ఆటకెక్కాయని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు ఉచిత ప్రయాణం తప్ప ఏఒక్కటి సాధ్యం కాలేకపోయిందని కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు పరుస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు పరచకపోవడంతో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత పెరిగిందని అన్నారు. అమలుపరచలేని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ చెప్పే మాటలను నమ్మే ధోరణిలో తెలంగాణ ప్రజలు లేరని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అత్యధిక పార్లమెంటు స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ అభ్యర్థి సుదీర్ కుమార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఇందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల వలె పని చేయాలని వెల్లడించారు.



ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్దగోని యాదగిరి, మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సతయ్య, సీనియర్ నాయకులు రాసమల్ల కొమురయ్య, పెండ్లి వెంకట్ రెడ్డి, సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, నూనెముంతల యాదగిరి, సింగపురం రవి, ఎడ్ల బాలరాజు, జీడికంటి నాగరాజు, రాసమల్ల మధు, చేర్కు చైతన్య, పెద్దగోని రాకేష్, కావటి దానయ్య, అచ్యుత్, రాసమల్ల శేఖర్, ఎడ్ల దుర్గాప్రసాద్, బోయిని యాదగిరి, కావటి చందు, చేర్కు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తస్మా జాగ్రత్తగా ఉండాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం**

**కోహె/సిద్ధిపేట,మే 05(అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీలు అంటూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి కార్డులు పంచుతూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సైతం గ్యారంటీల పేరుతో మరో మోసానికి ఇంటింటికి కార్డులు పంచుతూ పథకాలకు దరఖాస్తులు అంటూ ప్రజలను నట్టేట ముంచేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని బిజెపి మండల అధ్యక్షుడు కోహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం-స్వరూప విజ్ఞప్తి చేసారు. కోహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ ప్రజలను వంచించి నట్టేట ముంచడమే తప్ప కాంగ్రెస్ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమీ ఏమీలేదని అధికారంలోకి వచ్చి ఐదు నెలల గడుస్తున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలకే దిక్కుమొక్కు లేదు ఫ్రి కరెంట్ అంటూ ఒక్కో ఇంటికి వేల రూపాయల కరెంట్ బిల్లుల మోత మోగిస్తున్నారని, డిసెంబర్ 9.న.అధికారంలోకి రాగానే 2.లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఆ నెల ఈనెల అంటూ కాలయాపనతో నేటికి అతిగతిలేదని, 4.వేల పింఛన్ పెంపు ఉసేలేదని, మహిళలకు 2500.వందల భరోసా మటుమాయం అయిందని, 15.వేల రైతు భరోసా జాడేలేదు, భూమిలేని రైతు కూలీలకు 12.వేల సహాయం ముచ్చట సప్పుడేలేదు, కొత్త రేషన్ కార్డు, గృహాలక్ష్మి, కళ్యాణాలక్ష్మి,




వచ్చిన దాఖలలే ఖరువు ఇవన్నీ ఇలా ఉంటే మళ్ళీ గ్యారంటీలు అంటూ మరో డ్రామాకు మొదలెట్టిన కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా అప్రమత్తమై పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెడితేనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లకు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి గుర్తుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నికలు ఓటువేసేముందు బాగా ఆలోచించి ఏ పార్టీతో దేశానికి మంచి జరుగుతుందో ఆలోచించి ఓటువేయలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్,బండ జగన్ యాదవ్, కంది సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

# ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి

**- మహబూబ్ జిల్లా డీఎస్పి తిరుపతిరావు**
**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ**
**- అపరిచిత వ్యక్తుల కదలికలపై సమాచారం అందించాలి**

**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ మే 05/ అక్షరం న్యూస్:**-రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ జిల్లా డిఎస్పి తిరుపతి రావు అన్నారు. ఆదివారం కొత్తగూడ మండలంలోని పాలు గ్రామాలను మహబూబాబాద్ జిల్లా డీస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు, కొత్తగూడ ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రస్తుత పరిస్థితులను ఆరాతీశారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అప్రమత్తంగా ఉండాలని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి తిరుపతి రావు మాట్లాడుతూ..ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, ప్రలోభాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్నా సమాచారం అందించి



పరిష్కరించుకోవాలని. అపరిచిత వ్యక్తుల కదలికలపై సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు భోజ్య నాయక్, గణపతి,ప్రశాంత్, కిషోర్, భరత్, ఈర్య నాయక్ పోలీస్ సిబ్బంది, కేంద్రబలగలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలి

**- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా:మే 5 అక్షరం న్యూస్ :** రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ 5 గ్యారెంటీ మేనిఫెస్టో పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శివరామకృష్ణ మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల గురించి శ్రమ చేస్తున్న రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధానమంత్రి అయ్యే విధంగా చూడాలని ప్రజల తరపున మాట్లాడడానికి ప్రజలందరి ఆశీస్సులతోని పార్లమెంటులో చట్టసభలు ప్రాతినిత్యం వహించాలని దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని ఆ కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆయన ప్రధాని అయితే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల యూత్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, గ్రామ యుత్ ప్రధాన కార్యదర్శి



కొంత మధుకర్ మాజీ వార్డ్ మెంబర్ దుస్స సదయ్య, గ్రామ యూత్ సభ్యులు బండెల శ్రీనివాస్ మద్దుల నరేష్ వడ్నాల అజయ్ గడ్డం రాజేష్ సొన్నాయి టెంకం ప్రేమ్ సాగర్ మద్దుల బాలయ్య, మద్దుల రాజు తదితరులు ఉన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడు బండి వితరణ..

**ఖమ్మం/ వైరా మే 5 (అక్షరంన్యూస్)ం:**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అద్వర్యం లో రీజన్ చైర్ పర్సన్ లయన్ లగడపాటి ప్రభకరరావు లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం దంపతుల పెళ్ళిరోజు సందర్భం గా వారి ఆర్థిక సహాయం తో చీరు వ్యాపారి అయిన బ్రాహ్మణపల్లి కి చెందిన కుక్కల సంధ్య కు జీవనోపాది నిమిత్తం తోపుడు బండి అందించారు. ఈ కార్యక్రమము లో డిస్టిక్ పాస్ట్ గవర్నర్
లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు పక్కన చీరు వ్యాపారం చేసుకుంటున్న వారికి జీవనుపాది కల్పించడం లో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో జిఎం టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ఎనమద్ది శ్రీను, వుయ్యూరు రామకృష్ణ, గుత్తికొండ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ అన్న గెలుపు కొరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి తూర్కపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జవ్వాజి బాలకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ కాశోల్లా పద్మ -దుర్గ ప్రసాద్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొడ్డదేవదాస్,బీ ఆర్ ఎస్సీ పార్టీ సి నియర్ నాయకులు నగనూరి చందు,అంకని రంజిత్,నగునూరి దుర్గాప్రసాద్,జెల్ల భూమయ్య,కర్రోళ్ల బాలయ్య,బోడెల్లి మల్లయ్య,రాజానర్సు,మల్లేష్, ప్రభుదాస్,బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కాశోల్లా సాయి ప్రసాద్,సోషల్ మీడియా వారియర్ ఏర్పుల సాయి తేజ మోహన్,తిరుపతి,శేఖర్,హరీష్,ప్రవీణ్,అభిలాష్, చిరంజీవి,రాజు, శ్రీను రాజయ్య,మైసయ్య బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి

**- రెండు పాడిపశువులు మృతి**
**- తల్లికి తప్పిన పెను ప్రమాదం**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మే 5:** పిడుగుపాటుకు యువకుడితో పాటు రెండు పాడి పశువులు మృతి చెందిన సంఘటన మండలంలోని కోడూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. కోడూరు గ్రామానికి చెందిన దాసరి అజయ్ (23) తన తల్లి రేణుకతో వ్యవసాయ భూమి వద్ద పాడి పశువులను మేపుతున్న క్రమంలో ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమైంది. దీంతో భయాందోళనకు గురైన రేణుక, అజయ్ పాడి పశువులను కొట్టంలో కట్టివేసేందుకు వెళ్తున్న క్రమంలో ఒక్కసారిగా ఉరుమ లు, మెరుపులతో పిడుగుపడింది. దీంతో కొట్టంలో పశువులను కట్టివేసేందుకు వెళ్తున్న అజయ్ పాటు పాడి పశువు, ఆవు " దూడ అక్కడికక్కడే మృతి చెందాయి. యువకుడి తల్లి రేణుక స్పృహ తప్పి



పడిపోయింది. అజయ్ సెంట్రింగ్ పనులతో పాటు వ్యవసాయ పనులు చేస్తూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేవాడు. యువకుడితో పాటు రెండు పాడి పశువులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పిడుగుపాటు ఆకస్మాత్తుగా అజయ్ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు గ్రామస్థుల హృదయాలను కలచివేశాయి. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చేసి అదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గడ్డంవంశీ కృష్ణకు మద్దతుగా బైక్ యాత్ర



**కాల్వ శ్రీరాంపూర్ జిల్లా మే 5 అక్షరం న్యూస్:** ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఆదివారం బైక్ యాత్ర చేపట్టారు యాత్ర పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో గుండా తిరుగుతూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా బైక్ యాత్రికులకు మద్దతుగా కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలుకుతూ శాలువా కప్పి మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగినది ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ లో కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రామారావు నాయకత్వంలోరానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి, సబ్బని రాజమల్లు, కారుపాకల రమేష్,ఆషాడపుసురేష్, తాండ్ర గోవర్ధన్, మద్దుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లరాం నాయక్‌ని పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్..



**ఖమ్మం/ తల్లాడ మే 5 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లిగారైన లక్ష్మీబాయి నిన్న పరమపదించారు. ఈ విషయం తెలుసుకుని బలరాం నాయక్ ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, గుగులోతు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం.!

**- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**






శేరిలింగంపల్లి మే5 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో నిర్వహించిన డివిజన్ శక్తి కేంద్రం ఇన్చార్జిలు ముఖ్య నాయకుల సన్నాహాక సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరీమణి శ్రవణ్య రెడ్డి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలో పాటు మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నరేంద్ర మోదీ సారద్యంలో దేశంలో ఎన్నో అభివృద్ధి పనులు వేగ వంతం చేసారని 10 సంవత్సరాలనుండి దేశం ఆర్థికంగా అడుగులు పడ్డాయాని అన్నారు. మూడో సారి మోదీ సర్కార్ ని ఏర్పాటు చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ ఇంచార్జిలు, శక్తి కేంద్రల ఇంచార్జిలు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, ఎస్టి మోర్చా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖని చౌరస్తా నుంచి కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ



**జ్యోతి నగర్ మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని చౌరస్తా నుంచి ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు జంగమ శ్రీనివాస్ అరగంటి కృష్ణ సింగరేణి కార్మికుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు. గోదావరిఖని చౌరస్తా నుంచి పలు వీధులు తిరుగుతూ ఎన్టిపిసి వరకు ర్యాలీ కొనసాగింది. రామగుండం శాసనసభ్యులు బైక్ ర్యాలీ తో ప్రచారం చేస్తూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కి చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెల్పించాలని కోరారు రామగుండం నియోజకవర్గం ప్రాంతానికి అభివృద్ధి చేసే దిశలో నాతో పాటు ఉండి అసెంబ్లీలో సమస్యల పై నేను కొట్లాడి నిధులు తీసుకొస్తాను పార్లమెంట్ లో గడ్డం వంశీ కృష్ణ నిధులు తీసుకొస్తారని అన్నారు. మే 13వ తేదీ నా కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మహంకాళి స్వామి పెద్దల్లి ప్రకాష్ బొంతల రాజేష్ ఐ ఎన్ టి సి నాయకులు నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- హనుమకొండ డివిజనల్ ఇంజనీర్ బి. సామ్యా నాయక్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 05 (అక్షరం న్యూస్):** విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ డివిజనల్ ఇంజనీర్ బి. సామ్యా నాయక్ అన్నారు. ప్రమాద నివారణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం భీమదేవరపల్లి మండల ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు, రైతులు, విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అధికారులు విద్యుత్ ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యుత్ భద్రత, పొదుపు, సూచనలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యుత్ సిబ్బందికి సేఫ్టీ పనిముట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రాజు, ఏఈ లు లక్ష్మణ్ నాయక్, శిరీష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాచకునికి ఆంజనేయ స్వామి భక్తుల సపర్యలు....

**మహబూబాబాద్/కేసముద్రం/మే5/అక్షరం న్యూస్:** కేసముద్రం రైల్వేస్టేషన్ ప్రాంతంలో యాచకునికి ఆదివారం ఆంజనేయ స్వామి భక్తులు సపర్యలు చేశారు.మాసిపోయిన దుస్తువులతో గడ్డం,జుట్టు అపరిశుభ్రంగా యాచకుడు ఉండడంతో ఆంజనేయ స్వాములు స్పందించారు.సమీపంలోని క్షౌరకుడిని పిలిపించి వెంట్రుకలు శుభ్రం చేయించి,కొత్త బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ..మానవ సేవయే మాధవ సేవ అనే సూక్తిని అనుసరిస్తూ యాచకునికి సేవలందించినట్లు తెలిపారు.ఆంజనేయ స్వామి ఈ సేవ చేసేందుకు మాకు అవకాశం కల్పించినట్లుగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు ధరావత్ భీమానాయక్,పానుగంటి సుధాకర్,లాల్ సింగ్ నాయక్,ఇమ్మడి సంజీవ,శ్రీహర్ష, రణేష్ నాయక్,సంజయ్,సుధీష్ రెడ్డి పాల్గొన్నారు...



# ఆటో కార్మికులకు అండగా ఉంటాం..




**- ఐఎన్ టీయూసీ ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి**

**ఖమ్మం/ తల్లాడ మే 5 (అక్షరంన్యూస్) ఖమ్మం:** ఆటో కార్మికులందరికీ ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్ఆర్ కన్వెన్షన్ లో సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ప్రసంగించారు. రాయితీలు అందేలా చూస్తామని, సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. అందరూ తమ గ్రామాల్లో కాంగ్రెస్ తరఫున విస్తృత ప్రచారం చేయాలని, భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్నికలు ముగిశాక.. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ళు మంజూరు చేయిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, వివిధ అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రసాద్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక..




**ఖమ్మం/తల్లాడ మే 5 (అక్షరంన్యూస్) నేలకొండపల్లి:** మండలంలోని ముజ్జుగూడెం గ్రామానికి చెందిన 25 బీఆర్ఎస్ కుటుంబాల వారు సీనియర్ నాయకులు వేగినాటి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే లక్ష్యంతో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో గంధం నాగరాజు, సీమ విజయ్, సీమ బాబు, భాస్కర్, మోకాలు రాములు, యాతాకుల రాజా, శ్రీనివాసరావు, నారాయణ, గోవిందు, నాగేంద్ర తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలి కూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్

**- నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్ తోనే సాధ్యం:రాజ్ ఠాకూర్**



ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణ ప్రచారం నిమిత్తం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. గోదావరిఖని నుంచి శాసనసభ్యులు మక్కాన్సింగ్ బైక్ ర్యాలీతో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ వరకు తరలివచ్చారు. అనంతరం అక్కడ భారీ ఎత్తున ప్రజలతో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అసిఫ్ పాషా భరత్ గౌడ్ రమేష్ మల్లేష్ డివిజన్ అధ్యక్షులు, ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ మనాలి ఠాకూర్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ కొలిపాక సుజాత కళ్యాణ్ శంకర్రావు. వెంగళ బాబు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తో పాటు గడ్డం వంశీకి గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర , ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెసే.. తెలంగాణా ఇచ్చింది కాంగ్రెసే

**- రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.05/ అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పిలుపునిచ్చారు.రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి అధ్యక్షతన స్థానిక ఉర్దూఘర్ లో జరిగిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం సమావేశం రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి మరియు మెహమూద్ ఖాన్ మాట్లాడుతూ తాతల కాలం నుండి కాంగ్రెస్లోనే ఉన్నామని ,కాంగ్రెస్ లోనే ఉంటామని కొందరు నాయకులు పొద్దున్న ఒక పార్టీ సాయంత్రం ఒక పార్టీలో ఉంటున్నారని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్, తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ అని నాయకులు గుర్తు చేశారు. ముస్లిం లు ఎవరికీ భయపడరన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ముస్లింలు కీలక పాత్ర పోషించారని అన్నారు. మనమందరం ఒక తాటి మీదకు వచ్చి భారీ మెజారిటీతో ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించి పార్లమెంట్కు పంపించాలని, కొత్తగూడం అశ్వరావుపేట నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు సమావేశమయ్యారు. కాగా ముస్లిం సబ్ కమిటీ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే కరీం పాషా జిల్లా వైస్ ప్రెసిడెంట్, ఎండి కమార్ టౌన్ జనరల్ సెక్రెటరీ,ఎస్కే జానీ పాషా టౌన్ ప్రెసిడెంట్, ఎస్కే అహ్మద్ టౌన్ సెక్రెటరీ, నయీమ్ యూత్ టౌన్ ప్రెసిడెంట్, ఉద్యమకారుడు సయ్యద్ రషీద్, అక్బర్, ఆసలం, జావేద్,ఎస్ కే యాకూబ్, ఎస్ కే వజీర్, షబ్బీర్, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ అన్నకు మద్దతుగా గోపాల్ పల్లి,చిప్పలపల్లి గ్రామంలో గడపగడపకు ప్రచారం చేసి బిజెపిని మళ్లీ మూడోసారి అధికారంలోకి తేవాలని అభివృద్ధిని కొనసాగించాలని కోరారు ఈ సందర్భంగా ప్రజల నుంచి బిజెపికి అనూహ్య స్పందన వచ్చింది ఎన్నికలలో బిజెపికి 400 సీట్లు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కథ ముగిసిందని గ్రామాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ వైపు ఉన్నారని,ప్రజల నుండి అద్భుతంగా స్పందన వస్తుందన్నారు.మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చూడాలని గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎంపీ బండి సంజయ్ కుమార్ వేలకోట్ల అభివృద్ధి పనులు చేపట్టారాని , ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచన చేసే గొప్ప నాయకుడు బండి సంజయ్ కుమార్ అన్నారు.జరగబోయే ఎన్నికల్లో ధర్మ రక్షకుడు, కార్యసాధకుడు బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ , జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సౌళ్ళ క్రాంతి, బాద నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వరి వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిగురు వెంకన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలు మహేశ్వరి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ నాయక్, పి ఎస్ ఎస్ డైరెక్టర్ గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మెంగని మహేందర్, ఎదునూరు గోపి, నామాపూర్ ఉపసర్పంచ్ తిరుపతి, జిల్లల్ల మల్లేశం, మీస శంకర్, సత్తయ్య, కదిరి తిరుపతి, కళ్యాణ్ ,సుద్దాల స్వామి, ఓరగంటి సత్యం, , ఊరడి రాజు,బుర్ర శీను, స్వామి, మీస శీను, అజయ్, బాబు, ఎల్లం,, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

